



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శనివారం 5, జూలై, 2025





# సమస్యల ఒడిలో ప్రభుత్వ కళాశాల

వివరాలు 2 లో..

- సమస్యల ఒడిలో పెనుబల్లి ప్రభుత్వ కళాశాల
- పెచ్చులు ఊడుతున్న తరగతి గదులు
- భయాందోళనలో విద్యార్థులు
- టాయిలెట్లు లేక ఇక్కట్లు.
- అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా ప్రభుత్వ కళాశాల
- మసకబారుతున్న పెనుబల్లి కళాశాల వైభవం
- ప్రభుత్వ తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి
- బస్సు సౌకర్యం లేక హాస్టల్ని ఆశ్రయిస్తున్న వైనం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతుంది. పట్టించు కోవాలసిన అధికారులు కళాశాల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యంతో కళాశాల అనేక సమస్యలతో, సౌకర్యాల లేమి తో కళాశాల అభివృద్ధి కుంటుపడుతుంది. గత ఘన చరిత్ర మసకబారుతుంది. కళాశాల 2001 లో మంజూరు అయింది. మూడు సంవత్సరాలు జిల్లా పరిషత్ స్కూల్లోనే నడిపించారు. 2004 సంవత్సరంలో కళాశాల నూతన బిల్డింగ్ ని నిర్మించి తరగతులను ప్రారంభించారు. నాటి నుండి కళాశాల లో చదివిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరుస్తూ మంచి ఉత్తీర్ణత సాధిస్తుంది. గత సంవత్సరం మంచి ఫలితాలు సాధించింది. పెనుబల్లి కళాశాలకు విద్యార్థుల సంఖ్యలో జిల్లాలో 6వ స్థానంలో నిలిచింది. ప్రస్తుతం కళాశాలలో సుమారు ప్రథమ సంవత్సరం 120 మంది, ద్వితీయు సంవత్సరంలో 80 విద్యార్థులు వున్నారు. ఈ సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది.




# అంగన్వాడీల నిర్వాహకుల నిర్లక్ష్యం..

- నాసిరకమైన ఆహారం... నాణ్యత లోపించిన గుడ్లు.... కాలం చెల్లిన పాలు
- ఫలితంగా కోల్పోయిన గర్భం ఇద్దరు మహిళలు ?
- ఒకరికి మూడు... మరొకరికి ఆరు నెలల్లో గర్భస్రావం.!
- ఇదీ సీతారాంపురం ఫేస్-1లో నెలకొన్న విషాదం
- "సూర్య" ముందే చెప్పిన కథనం "కోడిగుడ్లలో ఎదుగుతున్న శిశువు"

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) -** అంగన్వాడీ కేంద్రాల్లో శిశువు తయారవుతున్న కోడిగుడ్లను సరఫరా చేస్తున్నారనే దారుణం "సూర్య" దిన పత్రిక ముందే హెచ్చరించింది. అయినా కూడా సంబంధిత శాఖాధికారులు స్పందించలేదు... అందుకు పర్యావసానమే ఈ రోజు ఇద్దరు గర్భిణీలు తమ గర్భాన్ని కోల్పోవాల్సిన దుస్థితి నెలకొందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిణామం యావత్ అంగన్వాడీ శాఖను లీడ్ చేస్తోన్న అధికారుల నిర్లక్ష్యమా లేక ఆపై అధికారుల పర్యవేక్షణ లోపమా వారే తేల్చుకోవాల్సిందే.

2లో



- నిజాలు రాస్తే చంపుతారా?
- కబ్జాలపై కథనాలు రాస్తున్న సూర్య విలేకరిపై దాడి
- ఇదేనా ప్రజాస్వామ్యం?

# జాన్ వెస్లీ సారూ...... ఇవేనా మీ పార్టీ సిద్ధాంతాలు?




**చర్ల,సూర్య (మేజర్ న్యూస్)-** నిజాలను వెలుగులోకి తీసుకువచ్చేందుకు నిర్భయంగా వార్తా కథనాలు రాస్తున్న సూర్య విలేకరిపై దాడి, హత్యాయత్నం చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు.పేదలను అడ్డు పెట్టుకొని కొందరు సిపిఎం పార్టీ నాయకులు చర్ల మండల కేంద్రంలో చేసిన భూ ఆక్రమణలపై వరుస కథనాలు రాస్తున్న సూర్య దినపత్రిక చర్ల మండల విలేకరి రవికిరణ్ గురువారం రాత్రి ఇంటికి వెళ్లి సిపిఎం పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు వెళ్లి రవికిరణ్ కుటుంబ సభ్యులను దుర్భాషలాడుతూ బెదిరించారు. రాత్రి 12 గంటల వరకూ అక్కడే మాటువేసి రవికిరణ్ కోసం ఎదురు చూసారు. ఆయనకు విషయం తెలిసి రాత్రి ఇంటికి రాకపోవడంతో శు క్రవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో రవికిరణ్ ఒక బైక్ షోరూం వద్ద ఉండగా అక్కడికి సిపిఎం పార్టీకి చెందిన సుమారు 100మంది వచ్చి దాడికి పాల్పడి హత్యాయత్నం చేసారు. పోలీసులు రావడంతో పరారయ్యారు.

2వ పేజీలో...

# నీటిలో మునిగి ఇద్దరు సోదరులు మృతి.....



**చిన్నమండవ గ్రామంలో విషాదఛాయలు.....**

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:** చింతకాని మండలం చిన్న మండవ మున్నేటిలో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు మునిగి కాసిమాల నాగ గోపి (21), కాశీ మాల నందకిషోర్ (19) అనే అన్నదమ్ములు శుక్రవారం మృతి చెందారు.

3లో

# సమస్యల ఒడిలో ప్రభుత్వ కళాశాల




మొదటి పేజీ తరువాయి

కళాశాలలో అన్ని సబ్జెక్టులకు లెక్చరర్లు ఉన్నారు. విద్య బోధన బేషుక్ గానే ఉందనడానికి గడిచిన సంవత్సరాల ఉత్తీర్ణశాతమే దర్శనం. ఇంతవరకు బాగానే వున్నా కళాశాల అనేక సమస్యల చిక్కుకుపోతుంది. విద్యా బోధన బాగానే ఉన్నా కళాశాలలో సౌకర్యాల కొదవ కొట్టొచ్చినట్లుగా కనిపిస్తున్నాయి.

### శిథిలమవుతున్న కళాశాల తరగతి గదులు

ఇంత చరిత్ర ఉన్న జూనియర్ కళాశాల భవనం అప్పుడే శిథిలావస్థకు చేరుకుంది. చిన్న పాటి వర్షానికి తరగతి గదుల స్లాబు లు ఉరుస్తున్నాయి. స్లాబ్ కాంక్రీట్ పెచ్చుకలు ఊడిపోతున్నాయి. ఈ క్షణాన పెచ్చుకలు ఊడి పైన పడతాయోనని విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపక సిబ్బంది భయాందోళనలో వ్యక్తం చేస్తున్నారు.

### లెక్చరర్ల, సిబ్బంది చొరవ

ప్రథమ సంవత్సరం విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చేర్పించడంలో కళాశాల లెక్చరర్ల కృషి ఎంతో ఉంది. లెక్చరర్ రత్నాకర్ ఆధ్వర్యంలో కళాశాల లెక్చరర్లు, సిబ్బంది ఈ సంవత్సరం అడ్మిషన్ల కోసం గ్రామాల్లో 10 పూర్తయిన విద్యార్థుల ఇంటికి వెళ్లి ప్రభుత్వ కళాశాల విద్య బోధనపై, ఉపయోగాలను తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. విద్యార్థులను చేర్చడంలో కొంతవరకు విజయం సాధించారు.

### బస్సు సౌకర్యం లేక హాస్టల్ ను ఆశ్రయిస్తున్న వైనం

ప్రయాణ సౌకర్యాల లేమితో కళాశాలలో అడ్మిషన్లు తగ్గాయని తెలుస్తుంది. పెనుబల్లి ప్రభుత్వ కళాశాలలో చేరేందుకు ఆసక్తి చూపుతున్న పెనుబల్లి మండలంలో రామచంద్రపురం, ఏరుగట్ల, భవన్న పాలెం, శ్రీనివాసపురం, కొత్త పాత కారాయి గూడెం, కొండ్రుపాడు మరి కొన్ని గ్రామాలకు చెందిన విద్యార్థులకు కళాశాలకు చేరుకునేందుకు సరైన బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రభుత్వ కాలేజీలో చేరడాన్ని విరమించుకున్నారు. ఆర్థిక భారం పడుతున్న దూరప్రాంతాల్లో హాస్టల్ వసతి ఉన్న కళాశాలలో చేరుతున్నారు. ఈ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పిస్తే కొంత మంది విద్యార్థినీ విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చేరే అవకాశం ఉంది. జపాన్లో ఒక విద్యార్థి కోసం ఏకంగా రైలునే జపాన్ ప్రభుత్వం నడిపిందని విన్నాం. కొన్ని గ్రామాల విద్యార్థుల కోసం ఒక్క బస్సుని ఏర్పాటు చేయవచ్చు కదా...అని ఆ గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. సత్తుపల్లి డిపో మేనేజర్ చొరవ చూపాలని కోరుతున్నారు.

### అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా...

కళాశాలకు నైట్ వాచ్మెన్ లేకపోవడంతో రాత్రి సమయంలో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది. కొందరు ఆకతాయిలు రాత్రి సమయంలో మద్యం, ఇతర మాదకద్రవ్యాల సేవించేందుకు కాలేజీ ఆవరణాన్ని ఉపయోగించుకుంటున్నారని స్థానికుల్లో విమర్శలు వినిపిస్తున్నాయి.

### కళాశాలలో మచ్చుకు కొన్ని సమస్యలు

కళాశాలను శుభ్రం చేయకపోవడంతో చెత్త చెదారం పేరుకుపోతుంది. స్వీపర్, ఇతర సిబ్బంది కొరతతో శుభ్రత పరిశుభ్రత కొరవడింది. కనీసం విద్యార్థులు తాగేందుకు మంచినీటి సౌకర్యాన్ని కూడా ఇబ్బందిగా మారింది. కళాశాల ప్రిన్సిపల్ లెక్చరర్లు కలిసి సొంత ఖర్చులతో తరగతి గదులను, ఆభరణా శుభ్రం చేయడం, మంచినీటి సౌకర్యాన్ని కల్పిస్తున్నారు. ప్రభుత్వం నుండి ఇటువంటి ప్రోత్సాహం అందడం లేదని కనీస అవసరాలు తీర్చడానికైనా నిధులు సమకూర్చడంలేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కళాశాలలో గంట కొట్టే నాధుడే లేకుండా పోయింది. ముఖ్యంగా టాయిలెట్లు ఉండి వాడుకోలేకపోవడం మరి బాధాకరమైన విషయం. కళాశాలలో టాయిలెట్లలో నీటి వసతి, శుభ్రం చేయడం లేక విద్యార్థినీ, విద్యార్థులు ఇబ్బందులను చెప్పుకోలేకపోతున్నారు. ప్రభుత్వాలు, ఉన్నతాధికారులు ప్రైవేటు విద్య వద్దు, ప్రభుత్వ విద్య ముద్దు అంటూ ప్రచారాలు చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులకు అనేక సదుపాయాలు, వసతులు, అదనపు సౌకర్యాలు ప్రభుత్వాలు కల్పిస్తున్నాయని ప్రచారం బాగానే ఉంది. కానీ ప్రభుత్వ కళాశాలలో , విద్యార్థులకు అదనపు సౌకర్యాలు, వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు అన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో ఫలితాలు సాధిస్తున్న సౌకర్యాల లేమితో ప్రభుత్వ కళాశాల మేడ్చేందుకు విద్యార్థులు ఆసక్తి చూపడం లేదని మేధావులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, విద్యాశాఖ ఉన్నతాధికారులు ప్రభుత్వ కళాశాలలపై సీత కన్ను వేయకుండా దృష్టి సారించి ప్రభుత్వ కళాశాల సౌకర్యాలను కల్పించి కళాశాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని విద్యావేత్తలు మేధావులు విజ్ఞప్తి చేస్తున్నారు.

### కళాశాలలో సౌకర్యాల కొరత : కళాశాల ప్రిన్సిపాల్ యూసఫ్




కళాశాల ప్రిన్సిపాల్ యూసఫ్‌ను వివరణ అడగగా కళాశాలలో సౌకర్యాల కొరత ఉందని కళాశాల ప్రిన్సిపల్ యూసుఫ్ తెలిపారు. అధ్యాపకులు తో కలిసి కొంత మొత్తాన్ని వెచ్చించి మంచినీటి సౌకర్యం, కళాశాల శుభ్రతకు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. రాత్రి సమయంలో అసాంఘిక శక్తులు చేరి కళాశాల తలుపులు, కిటికీలు విద్యార్థుల బెంచ్ లను ధ్వంసం చేసారని పై అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం నిధులను కేటాయించిందని నిధులతో అధికారుల ఆదేశాలతో కళాశాల అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని ప్రిన్సిపల్ తెలిపారు. గత సంవత్సరంలో విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించారని, ఎంసెట్, ఇతర పోటీ పరీక్షలలో కళాశాల విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించారని పెనుబల్లి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ యూసుఫ్ వివరించారులి.

# అంగన్వాడీల నిర్వాహకుల నిర్లక్ష్యం ..

మొదటి పేజీ తరువాయి




మండల కేంద్రమైన అశ్వాపురం అంగన్వాడీ సెక్టార్ పరిధిలో సీతారాంపురం గ్రామంలో ఫేస్-1 కేంద్రాల్లో ఓ విషాదం చోటు చేసుకుంది. సీతారాంపురం కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉన్న అంగన్వాడి కేంద్రం ద్వారా చిన్నారులు, బాలింతలు, గర్భిణీ స్త్రీలు, లబ్ధిదారులు, గర్భిణీ స్త్రీలు 4గురు, బాలింతలు, ఇద్దరు, 3 మూడు సంవత్సరాల నుండి, 6 సంవత్సరాల లోపుపాలు 6గురు, 7టు మూడు సంవత్సరాల వారు 16 మంది లబ్ధిదారులు గా ఉన్నటువంటి అంగన్వాడీ కేంద్రంలో కేవలం నలుగురు గర్భిణి స్త్రీలు ఫీడింగ్ తీసుకుంటే ఇద్దరికీ ఈ దారుణం జరిగిందంటే ముమ్మాటికి కాలం చెల్లిన పాల ప్యాకెట్లు కారణం అవుతుందని విమర్శలు వెళ్లవెత్తుతున్నాయి. సంవత్సరాల లోపుకోడి గుడ్డు, బాలామృతం, బాలామృతం ప్లస్, పల్లి పట్టి, తదితర పౌష్టికాహారాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్నాయి. పిల్లలు, పిల్లల తల్లులు, బాలింతలు, ఆరోగ్యంగా ఉండాలని, మంచి పౌష్టికాహారాన్ని అందిస్తుంటే, అంగన్వాడి కేంద్రంలో మాత్రం కాలం చెల్లిన పాల ప్యాకెట్లు అందిస్తున్నారు. అయితే పాలు తీసుకున్న వారు ఎక్స్ పైరీ డేట్ పరిశీలించగా ఆ పాల ప్యాకెట్ల పై సుమారు 26 రోజులు మించి పోయాయి. ఆరు నెలల నుండి సెంటర్ ద్వారా పౌష్టికాహారం తీసుకుంటున్న బాలింతలు, తల్లి ఆరోగ్యంగా ఉంటేనే జన్మనిచ్చే పిల్ల దృఢంగా, ఆరోగ్యంగా జన్మనివ్వాలంటే ఈ పౌష్టికమైన ఆహారం సేవిస్తేనే ఉల్లాసంగా ఉంటారని డాక్టర్ నిపుణులు తెలియజేస్తున్నారు. అదే పద్ధతిలో సెంటర్ ద్వారా వారు సేవిస్తున్న ఆహారం, కాలం చెల్లి పోవడంతో వారి ఆరోగ్య పరిస్థితి క్షీణించి, ఈ పాలు త్రాగడం వల్ల, వాంతులు భీభత్సంగా అయ్యాయి. సమీపంలో ఉన్న భద్రాచలం, కొత్తగూడెం పట్టణ కేంద్రాల్లో ఉన్న ప్రైవేట్ ఆస్పత్రికి, మొదటి నుండి పరీక్షలు నిర్వహిస్తున్న స్త్రీల వైద్య ప్రత్యేక నిపుణులు గైనకాలజిస్ట్ ద్వారానే పరీక్షలు నిర్వహించి వారి సూచనలను పాటిస్తున్నారు. మీరు ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో డాక్టర్ వద్దకు చేరుకోగానే, ఒక బాలింతకు, మూడు నెల గర్భిణీ, మరొకరికి ఆరు నెలల తల్లి గర్భస్రావం జరిగి పోయింది. ఫలితంగా ఆయా గర్భిణీలు తమతమ గర్భాలను కోల్పోవాల్సి వచ్చింది. అంగన్వాడి సెంటర్ ద్వారా తీసుకున్న ఆహారం నాసిరకం, నాణ్యత లోపం, కాలం చెల్లిన వాటిని వాడటం ద్వారానే ఆ ఇద్దరికీ గర్భస్రావం జరిగినట్లు ఆయా కుటుంబ సభ్యులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

### గర్భిణీలతో చెలగాటమాడుతోన్న అంగన్వాడీ నిర్వాహకులు :

పిల్లలు, బాలింతలు, గర్భిణీ స్త్రీల ఆరోగ్యాలతో అంగన్వాడీ సెంటర్ నిర్వాహకులు చెలగాటమాడుతున్నారు. వీరిపై చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ... ఇష్టానుసారంగా ప్రవర్తిస్తూ... సరైన పోషణ గల ఆహారాన్ని, వారికి అందించకుండా దొడ్డి దారిన వెళ్లిపోవడంతో అర్హులైన వారికి అన్యాయం జరుగుతుందని పలువురు విద్యావంతులు అభిప్రాయ పడుతున్నారు. ఆరు నెలల నుండి పౌష్టికాహారం వాడుతున్న గర్భిణీ స్త్రీలల్లో... తల్లి కాబోతుందని కుటుంబంలో సంతోషమైన వాతావరణం సంతరించుకుంది. అంతలోనే ఆ సెంటర్లో ఇద్దరు గర్భిణీ స్త్రీలు గర్భిణీని కోల్పోయారన్న వార్త ఆ కుటుంబం సభ్యుల్లో విషాదం అలుముకుంది. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖ అధికారులు పూర్తిస్థాయి విచారణ జరిపించి, శాఖపై చర్యలు తీసుకోవాలని, మున్ముందు ఇలాంటివి పునరావృతం కాకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని పలువురు కుటుంబ సభ్యులు, నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

### ఈ విషయంపై సెక్టర్ సూపర్వైజర్ ని వివరణ కోరగా.



అశ్వాపురం సెక్టర్ కి బాధ్యతలు తీసుకొని కేవలం రెండు రోజులే అయిందని. ఈ విషయం తన దృష్టికి రాలేదని, సూపర్వైజర్ ధనలక్ష్మి తెలియజేశారు. ఇలాంటివి మళ్లీ పునావృతం కాకుండా తగు చర్యలు తీసుకుంటామని ఆమె తెలియజేశారు.

# జాన్ వెస్లీ సారూ...... ఇవేనా మీ పార్టీ సిద్ధాంతాలు?

మొదటి పేజీ తరువాయి

పైపెచ్చు విలేకరే తమ పార్టీకి చెందిన మహిళలపై దాడి చేశాడని పత్రిక ప్రకటన ఇవ్వడం అత్యంత దౌర్భాగ్యం. ఎవరు ఎవరి దగ్గరికి వెళ్లి దాడి చేశారు సమీపంలోని సిసి కెమెరాల పుటేజ్ లు పరిశీలిస్తే అర్థమవుతుంది. అమాయకులైన పేద ప్రజలను రెచ్చగొట్టి విలేకరులపై దాడికి పురిగొల్పడం,ఆ దాడులకు నేతృత్వం వహించడం సిపిఎం నాయకులకే చెల్లుబాటు అయ్యిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇక విలేకరిపై దాడి చెయ్యడం పట్ల విలేకరులు, జర్నలిస్టు సంఘాలు పెద్ద స్థాయిలో స్పందించడంతో సిపిఎం నాయకులు మాట మార్చారు.తాము ఏ విలేకరిపై దాడి చెయ్యలేదని ప్రచారం చేసుకుంటున్నారు. విలేకరిపై దాడి చేసే అభిప్రాయం తమకు లేదని వాదిస్తున్నారు. వారికి నిజంగా ఏటువంటి సంబంధం లేకపోతే అర్థరాత్రి సదరు విలేకరి ఇంటి వద్ద అర్థరాత్రి 12 గంటల వరకు సిపిఎం పార్టీకి చెందిన కార్యకర్తలు వెచి లేరాని చెప్పగలరా? అనే డిమాండ్లు వినిపిస్తున్నాయి.

అయితే సదరు పార్టీ సిద్ధాంతం వార్తలు రాస్తే దాడులు చెయ్యడమేనా? అనే విమర్శలు వినిపిస్తున్నాయి. నిజంగా భూ అక్రమాల్లో వారి పాత్ర లేకపోతే తనిఖీలకు వచ్చిన అధికారులను అడ్డుకోవాలని కానీ వార్త రాసిన విలేకరి ఇంటిని చుట్టూ ముట్టి దాడులకు ప్రయత్నాలు చెయ్యడమేంటి అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఒకవేళ నిజంగానే సదరు విలేకరి ఆ పార్టీని బ్లేమ్ చేసే విధంగా వార్తలు రాసినప్పుడు లీగల్ గా ప్రొసిడ్ అవ్వొచ్చు కద అనే అభిప్రాయాలు లేకపోలేదు. ఇక ఇప్పటికైనా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

### దాడులు చేయడమేనా కమ్యూనిస్టు సిద్ధాంతం?

పేద ప్రజల భూమి కోసం భుక్తి కోసం పోరాటాలు చేసిన సిపిఎం పార్టీ చరిత్రకు చెదలు పడుతున్నాయి. కొందరు నాయకులు చేసిన కబ్జాల రూపంలో పార్టీ అపఖ్యాతి మూటగట్టుకుంటుంది.

భూ ఆక్రమణలను కప్పిపుచ్చుకునేందుకు పేదలను అడ్డుపెట్టుకుంటూ దాడులకు, హత్యాయత్నాలకు పాల్పడుతున్నారు.ఎంతో ఘన చరిత్ర ఉన్న పార్టీకి ఇలాంటి కబ్జాకోరు నాయకుల వల్ల చెడ్డ పేరు వస్తుందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ చొరవ చూపి పార్టీ చర్ల మండల కమిటీలో కొందరు నాయకులు చేస్తున్న అక్రమాలపై దృష్టి సారించి వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# వినయ్‌ని అభినందించిన ప్రిన్సిపల్‌వై చిన్నప్పయ్య




**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)** – స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో 2022- 24 విద్యా సంవత్సరంలో బీఎస్సీ ఎంపీసీనీ పూర్తి చేసుకున్న జర్పుల వినయ్ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన సెంట్రల్ యూనివర్సిటీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌లో ఫిజిక్స్ విభాగంలో జాతీయస్థాయిలో 465 పొంది తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీలో ఫిజిక్స్ డిపార్ట్మెంట్‌లో సీటు సాధించిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై. చిన్నప్పయ్య అభినందించారు. కొమరారం సమీపంలో గల అమర్ సింగ్ తండా చెందిన జర్పుల వినయ్ అనే గిరిజన విద్యార్థి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇల్లందులో చదివి తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీలో ఎంఎస్సీ ఫిజిక్స్‌లో సీటు సాధించడం అభినందనీయ మన్నారు. వినయ్ జీవితంలో ఉన్నతమైన విద్యను అభ్యసించి అత్యున్నత శిఖరాలను చేరుకోవాలని సందర్భంగా అధ్యాపకులు వినయ్‌కి అభినందనలు తెలియజేశారు.

# బస్టాండ్‌లో పెట్రోల్ బంక్ నిర్మాణంపై ఆగ్రహించిన యువత..

### బంక్ నిర్మాణం నిలిపివేయాలని కోరుతూ పట్టణంలో మౌన ప్రదర్శన...

### అధికారులకు వినతి పత్రాలు అందజేత




**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)** – ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్య వైఖరి, ప్రజలతో సంప్రదింపులు లేని అహంకార ధోరణి... పట్టణ ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా..బస్టాండ్‌లో పెట్రోల్ బంకు ఏర్పాటుకు ప్రైవేటు వ్యక్తులకు లీజుకు ఇచ్చిన నేపథ్యంలో పట్టణ యువకులలో ఒక్కసారిగా ఆగ్రహం కట్టలు తెంచుకునేలా చేసింది. పెట్రోల్ బంకు నిర్మాణం ఆపివేయాలంటూ గత ఐదు రోజులుగా బస్టాండ్ ముందు టెంట్ వేసి దమ్మపేట యువత దీక్షలు చేపట్టిన నేపథ్యంలో శుక్రవారం బ్లాక్ రిబ్బన్లు కట్టుకొని పట్టణంలో మౌన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ టాకీస్ సెంటర్ నుండి తాసిల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని స్థానిక తహసిల్దార్, మండల మెజిస్ట్రేట్ భగవాన్ రెడ్డికి బస్టాండ్ లో పెట్రోల్ బంక్ నిర్మాణం ఆపాలంటూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందలపల్లి నుండి దమ్మపేట బస్టాండ్ వరకు బస్సు సర్వీసులను తీసుకురాలేకపోయినా అధికారుల పెట్రోల్ బంకు నిర్మాణానికి ఎలా లీజుకి ఇచ్చారు అంటూ ప్రశ్నించారు. ఆర్టీసీ ఆదాయాన్ని పెంచుకునే క్రమంలో ప్రయాణికుల కోసం నిర్మించిన బస్టాండ్‌ను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టి పట్టణవాసుల మనోభావాలు దెబ్బ తినేలా చేసిన సంబంధిత అధికారులు పెట్రోల్ బంక్ నిర్మాణాన్ని వెంటనే ఆపేయాలని అన్నారు. నిలిపివేయని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# సమ్మెను జయప్రదం చేయాలని జేఏసి మోటార్ సైకిల్ ర్యాలీ



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)**– ఇల్లందులో ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ పాత బస్టాండ్, జగదాంబ సెంటర్, జేకే కాలనీ, తిరిగి జగదంబ సెంటర్ మీదుగా, ఆమ్ బజార్ మెయిన్ రోడ్డు, గోవింద్ సెంటర్,కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.ర్యాలీలో సిఐటీయు, ఏఐటీయూసి, ఐఎఫ్టీయు, టీయుసిఐ, ఐఎఫ్టీయు నేతలు కార్మికులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు అబ్దుల్ నబీ, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎండి నజీర్ అహ్మద్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు సారంగపాణి, టియూసిఐ రాష్ట్ర నాయకులు యాకూబ్ షావలి, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు రామ్ సింగ్, ఏఐటియుసి ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, బంధం నాగయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి బాస శ్రీనివాస్, మండల కార్యదర్శి ఉడుత ఐలయ్య, సిపిఎం నాయకులు ఆలేటి కిరణ్, తాళ్లూరి కృష్ణ, ఐఎఫ్టియు నాయకులు ఎండి రాసుద్దీన్, తోడేటి నాగేశ్వరరావు, కొండపల్లి శ్రీనివాస్, టియూసిఐ నాయకులు మల్లెల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 9న జరిగే సార్వత్రిక సమ్మెకు సహకరించండి

### ప్రభుత్వరంగ సంస్థలను తాకట్టుపెట్టే కేంద్రం చర్యలను ప్రతిఘటిద్దాం

### కార్మికచట్టాల పరిరక్షణకోసం సమ్మెను జయప్రదం చేయండి

### కార్మికసంఘాల జిల్లా నేతలు

### ఫెడరేషన్లు, అసోసియేషన్ల ఆధ్వర్యంలో కొత్తగూడెంలో ర్యాలీ



**కొత్తగూడెం ఆర్‌సి, సూర్య (మేజర్‌న్యూస్)** – ప్రభుత్వ రంగ సంస్థలు, జాతీయ సహజ వనరుల రక్షణ, కార్మిక చట్టాల పరిరక్షణకోసం ఈనెల 9న జరిగే సార్వత్రిక సమ్మెకు అన్నివర్గాల ప్రజలు సహకరించాలని కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. సమ్మెను జయప్రదం చేయాలనీ కోరుతూ కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు, ఫెడరేషన్ల, అసోసియేషన్ల పిలుపుమేరకు శుక్రవారం కొత్తగూడెం పట్టణంలోని ప్రధాన సెంటర్ల మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని పాలకేంద్రం నుంచి ప్రారంభమైన ర్యాలీ ఎంజి రోడ్డు, పెద్దబజార్, బస్టాండ్, పోస్టాఫీసు మీదుగా బైపాస్ రోడ్డువరకు చేరింది.ర్యాలీ ప్రారంభ, ముగింపు సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, సిఐటియు జిల్లా నాయకులూ ఏజె రమేష్, ఐఎన్టియుసి జిల్లా నాయకులు జలీల్, ఐఎఫ్టియు, టియుఎల్ఈ జిల్లా నాయకులు సంజీవ్ ఏడుకొండలు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తోందని, జాతీయ సంపదను, ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా స్వదేశీ, విదేశీ కార్పొరేట్లకు అమ్మేస్తుందని ఆరోపించారు. డీజిల్, పెట్రోల్, వంట గ్యాస్, నిత్యావసరాల ధరలను పెంచి పేద, మధ్యతరగతివర్గాలపై పెనుభారం మోపుతోందని విమర్శించారు. కార్మిక చట్టాలను సవరించి శ్రామికుల శ్రమను యాజమాన్యాలు దోచుకునే విధంగా కేంద్రం కుట్రలు చేస్తుందన్నారు.ఈ పరిస్థితిలో జరుగుతున్న సమ్మెను విజయవంతం చేయడం ద్వారా కేంద్రానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వంగ వెంకట్, ఎస్ వి రమణమూర్తి, గెద్దాడు నగేష్, బండారు మల్లయ్య, భూక్యా శ్రీనివాస్, సిఐటియు నాయకులు భూక్యా రమేష్, బాలకృష్ణ, బాలరాజు, ఐఎన్టియుసి నాయకులు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 6వ తేదీన జరుగు సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



### ప్రజా సంఘాల వేదిక కన్వీనర్ జే.బీ.శౌరీ

**కొత్తగూడెం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)** – ఈ నెల 6వ తేదీన సాయంత్రం 3గంటలకు కొత్తగూడెం క్లబ్ లో ప్రజాకవి,ప్రకృతి కవి, తెలంగాణ ప్రభుత్వ అవార్డు గ్రహీత జయరాజ్, అంబేద్కర్ వాదులు, సామాజిక ఉద్యమ కారులు, ప్రకృతి ప్రేమికులకు ప్రజా సంఘాల వేదిక ఆధ్వర్యంలో జరుగు సన్మాన కార్యక్రమంలో ప్రతీఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ప్రజా సంఘాల వేదిక కన్వీనర్ జే.బీ.శౌరీ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కొత్తగూడెం పట్టణంతో పాటు వివిధ ప్రాంతాల్లో ప్రజాకవిగా, సామాజిక ఉద్యమ కారులుగా, అంబేద్కర్ వాదులుగా, ప్రకృతి ప్రేమికులుగా అదేవిధంగా మహాత్మా పూలే,అంబేద్కర్ ఆలోచనా విధానంతో సమాజంలో ఉన్న వర్గాలన్నింటికీ,ముఖ్యంగా అట్టడుగువర్గాల వారి హక్కుల పరిరక్షణ కోసం, సామాజిక సమానత్వం కోసం నిరంతరం కృషి చేస్తున్న వారికి కొత్తగూడెం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరగనున్న సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, విశిష్ట అతిథులుగా ఇల్లందు, వైరా శాసన సభ్యులు కోరం కనకయ్య, మాలోత్ రాందాస్ నాయక్, గౌరవ అతిథి సింగరేణి సీఅండ్ఎండి బలరాం నాయక్ లు హాజరవుతారని తెలిపారు. కావున మేధావులు, విద్యావేత్తలు,రాజకీయ నాయకులు,వివిధ కుల సంఘాల నాయకులు, మహిళా నాయకురాళ్ళు, ఉద్యోగులు, విద్యార్థులు, యువకులు, కార్మిక, కర్షకులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# టిఎల్‌యూడి పద్ధతిలో నాణ్యమైన బయోచార్ తయారీ



జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**సుజాతనగర్, సూర్య(మేజర్ న్యూస్)** – జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రత్యేకంగా ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసిన బయోచార్ యూనిట్ ద్వారా సుజాతనగర్ మండలంలోని మేకలగడ్డ గ్రామంలో బయోచార్ తయారీ ప్రక్రియను పరిశీలించారు.ఈ ప్రయత్నంలో 30 కిలోల వేస్ట్ కట్టెముక్కలను చిన్న చిన్న ముక్కలుగా చేసి మండించడం ద్వారా 10 కిలోల నాణ్యమైన బయోచార్ తయారు చేయగలిగారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇలా తయారైన బయోచార్ ను ఆవుపంచకం (ఆవుపేడ మొదలైనవి)తో కలిపి కొన్ని రోజులు నిల్వ ఉంచి ఆరబెట్టి, పొడిగా చేసి పంటలకు ఎరువుగా ఉపయోగించాలని సూచించారు. డివిజన్లోని రైతువేదికల ద్వారా బయోచార్ తయారీ విధానం గురించి రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.గ్రామాల్లో విరివిగా లభించే సర్కారు తుమ్మ చెట్టు కొమ్మలు, రహదారులు, కరెంట్ తీగలకు అడ్డంగా ఉన్న కొమ్మలను ఉపయోగించి తక్కువ ఆక్సిజన్‌లో టిఎల్‌యూడి (టాప్–లిట్ అప్ డ్రాఫ్ట్) పద్ధతిలో బయోచార్ తయారు చేయాలని సూచించారు. అలాగే, స్వయం సహాయక సంఘాలు బయోచార్ తయారు చేసి, విక్రయించడం ద్వారా లాభం పొందాలని తెలిపారు.బయోచార్ తయారీ సమయంలో ఉత్పన్నమయ్యే వేడిని ఎలా ఉపయోగించుకోవచ్చో, బయోచారు తయారీ విధానాన్ని మరింత తక్కువ ఖర్చుతో, సులభతరంగా రైతులు ఉపయోగించుకునేలా రూపొందించడానికి వివిధ పద్ధతులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిడిఆర్‌డిఏ పిడి, ఎంపీడీఓ , సుజాతనగర్ తహసీల్దార్ ఈసి రాజు, ఏడిఏ (టెక్నికల్), వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# నీటిలో మునిగి ఇద్దరు సోదరులు మృతి

మొదటి పేజీ తరువాయి

శుక్రవారం సాయంత్రం అన్నదమ్ములు నాగ గోపి నందకిషోర్ తో పాటు స్నేహితుడు ప్రవీణ్ ముగ్గురు మున్నేటి సమీపం వద్దకు వెళ్లారు. వారు తీసుకెళ్లిన ద్విచక్ర వాహనాన్ని శుభ్రపరిచి అనంతరం ఈత కోసం మున్నేటిలో దిగారు. ప్రవీణ్ ఒడ్డుకురాగా.. నాగ గోపి ,నందకిషోర్లు మున్నేటి వరద తీవ్రతలో గల్లంతయ్యారు. గల్లంతైన వారిని గుర్తించేందుకు స్థానిక యువకులు మున్నేటిలో గంట పాటు శ్రమించారు. అనంతరం వారిరువురి మృతదేహాలను స్థానికులు బయటకు తీసుకొచ్చారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు మృతి చెందడంతో చిన్నమండవలో తీవ్ర విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన కాశీ మాల చిన్న వెంకటి, సుభద్ర దంపతులకు ముగ్గురు కుమారులు కాగా నందకిషోర్ పెద్దవాడు ఇటీవల బీటెక్ పూర్తి చేశాడు. రెండో కుమారుడు మౌనకుమార్ ఖమ్మంలోని ఓ ప్రార్థన మందిరంలో ఫాస్టర్ గా పనిచేస్తున్నాడు. చిన్న కుమారుడు నాగగోపి ఇటీవలే ఇంటర్ పూర్తి చేశాడు. ఒకే కుటుంబంలో ఇద్దరు మృతి చెందడంతో వారిని ఓదార్చడం ఎవరి తరం కాలేదు. సంఘటనా తలాన్ని తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి , ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏఎస్ఐ లక్ష్మణ్ సందర్శించారు. మృతదేహాలను శవ పరీక్ష నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# కొత్వాల నాయకత్వంలో కాంగ్రెస్ ఛలో హైదరాబాద్కం



## పాల్వంచ నుండి భారీగా హైదరాబాద్ వెళ్లిన కాంగ్రెస్ నాయకులు

పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) - హైదరాబాద్‌లో శుక్రవారం జరుగనున్నకాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనానికి రాష్ట్ర రెవిన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు నాయకత్వం లో పాల్వంచ నుండి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీగా బయలుదేరి వెళ్లారు. 12కార్లు, 3 బస్సులలో సుమారు 150 మంది కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరారు.ఈ కార్యక్రమంలో కొత్వాలతో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, పెద్దమ్మగుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ఆర్టీఏ మెంబర్ బాదర్ల జ్యోషి కుమార్, కాంగ్రెస్ నాయకులు వై. వెంకటేశ్వర్లు, కాపా శ్రీను, వాసం మంగయ్య, షేక్ చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, కలగట్ల నాగి రెడ్డి, సామా వెంకట్ రెడ్డి, షేక్ బాషా, బోడా శ్రీలత రెడ్డి, అరుణ రెడ్డి, నందిని, వాసుమల్ల సుందర్ రావు, కటుకూరి శేఖర్, కొత్తపల్లి రవి, చౌగాని పాపారావు, భూక్యా రాములు, బండి నాగరాజు, తండా సూరయ్య, బందారి వేణు, భూక్యా ప్రసాద్, బాలాజీ, ఎలికా వెంకట్రావు, బూశెట్టి సాంబయ్య, వీరూ, పిల్లవాగు పాపారావు, బరిపటి ఆనంద్, ప్రభాకర్, సోమయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# విత్తనాల సేకరణలో రామవరం హై స్కూల్, కూలీ లైన్ హై స్కూల్ ప్రథమ స్థానం



కొత్తగూడెం అర్బన్, సూర్య మేజర్ న్యూస్ : విద్యార్థుల్లో పర్యావరణం-పచ్చదనం, చెట్ల ప్రాముఖ్యత పట్ల అవగాహన పెంచే క్రమంలో భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ వినూత్నంగా విత్తనాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ మేరకు కొత్తగూడెం మండలంలో రామవరం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల రామవరం, కూలీలైన్ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల కూలీలైన్ ప్రథమ స్థానంలో నిలిచాయి. ఆపై మండల స్థాయిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల రామవరం ప్రథమ స్థానంలో, కూలీలైన పాఠశాల ద్వితీయ స్థానంలో ఉన్నాయి. కాంప్లెక్స్ స్థాయి విజేతలకు రూ 1000 మండల స్థాయి విజేతలకు రూ 5000 ప్రోత్సాహకంగా కలెక్టర్ ప్రకటించారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించే వారికి రూ 50 వేలు ప్రోత్సహంగా కలెక్టర్ ఇవ్వనున్నారు. చెట్ల పెంపకం-వాటి ప్రాముఖ్యత గూర్చి ఈ వినూత్న కార్యక్రమాన్ని విద్యార్థుల్లో అవగాహన కలిగించేలా జిల్లా కలెక్టర్ వినూత్న%శ్%గా శ్రీకారం చుట్టారు. 80 రకాలు సుమారుగా 70 కేజీల విత్తనాలను విద్యార్థులు సేకరించారు. కొత్తగూడెం మండల స్థాయి ఎంపికలో నిర్ణేతలుగా ఆనందఖని ఉన్నత పాఠశాల సీనియర్ సిబ్బంది, కూలీ లైన్ స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం లాలు, కొత్తగూడెం ఎంఈఓ డాక్టర్ ప్రభుదయాల్, సిఆర్పిలు, ఎమ్ఆర్పిలు పాల్గొన్నారు.

# విత్తన సేకరణ పోటీలో ప్రథమ స్థానంలో నిలిచిన జూలూరుపాడు జెడ్పీఎస్ఎస్



## పాఠశాల ఉపాధ్యాయులను అభినందించిన ఎంఈఓ జూంకిలాల్

జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) - మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల పరిధిలోని మూడు కాంప్లెక్స్ పాఠశాలల విద్యార్థుల నుంచి విత్తన సేకరణ పోటీని నిర్వహించారు.జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు విద్యార్థుల నుండి వివిధ రకాల విత్తన సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందని మండల ఎంఈఓ బానోత్ జూంకిలాల్ తెలిపారు. విద్యార్థుల నుంచి సేకరించిన పలు రకాల విత్తనాలను పాఠశాల ఉపాధ్యాయులు ప్రదర్శనలో ఉంచారు. ప్రదర్శనకు ఉంచిన ఆకుకూరల, పండ్ల, కూరగాయల, నీడనిచ్చే చెట్ల, వాణిజ్య పంటల, చిరుధాన్యాల విత్తన సేకరణ ను పరిశీలించిన న్యాయ నిర్ణేతలు జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను విజేతగా ప్రకటించారు.మొదటి స్థానంలో నిలిచిన పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని, విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి బానోత్ జూంకి లాల్ అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తప్పేట లక్ష్మీనరసయ్య, పాపకొల్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మీరా సాహెబ్, కాకర్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవరావు,ఉపాధ్యాయులు నిమ్మగడ్డ ఉమా, రామిశెట్టి శ్రీనివాసరావు, సూరపనేని శాంత కుమారి, ఉమా మహేశ్వరి, సునీత, లలితా, అరుణకుమారి, శకుంతల, రామనాథం, గురుమూర్తి, జివిఆర్ ప్రసాద్, పటేల్ కృష్ణ, గుండా నాగ రమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సై అంటున్నా టీడీపీ



## రాబోయే స్థానిక ఎన్నికల్లో మండల వ్యాప్తంగా టీడీపీ పార్టీ అభ్యర్థులు పోటీలో ఉంటాం

## మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి ఉప్పల బ్రహ్మేంద్ర రావు

అశ్వారావుపేట రూరల్, సూర్య(మేజర్ న్యూస్) - తెలంగాణలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకు దూరంగా ఉన్న తెలుగుదేశం పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతోంది. రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై దృష్టి సారించిన పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు.. ఇటీవలే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండాలని పార్టీ నేతలకు పిలుపునివ్వడంతో అప్పుడే అశ్వారావుపేట మండలంలో టిడిపి శ్రేణులు స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారించారు. ఈ మేరకు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి ఉప్పల బ్రహ్మేంద్రరావు స్థానిక ఎన్నికల సమరానికి కార్యకర్తలు అంతా సిద్ధంగా ఉండాలని ఒక ప్రకటన విడుదల చేశారు. కొద్ది రోజుల్లోనే గ్రామ గ్రామాన కార్యకర్తల సమావేశం ఉంటుందని, కార్యకర్తల సూచనలు, సలహాలు తీసుకొని పార్టీని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా ప్రణాళికలు సిద్ధం చేద్దామని తెలిపారు. ప్రభుత్వాలు మారిన టీడీపీ అధికారం లేకపోయినా కూడా అశ్వారావుపేట మండలంలో తెలుగుదేశం పార్టీకే ప్రజల్లో ఎక్కువ ఆదరణ ఉందని బ్రహ్మేంద్రరావు తెలిపారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అంతా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలకు టిడిపి పార్టీ శ్రేణులు సై అంటున్నట్లు బ్రహ్మేందరావు తెలిపారు. స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మండల వ్యాప్తంగా టిడిపి అభ్యర్థులు పోటీలో ఉంటారన్నారు.

# విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించండి

## జెన్ కో సీఎండీ కి వినతి పత్రంఅందజేసిన హెచ్-142 నాయకులు



పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)- తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్-142) ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ లోని విద్యుత్ సౌధా లో జెన్ కో సీఎండీ హరీష్‌ని రాష్ట్ర అధ్యక్షులు కె వి రామారావు ఆధ్వర్యంలో కలిసి కార్మికులు, ఆర్టిజన్స్ సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు. సీఎండీ మాట్లాడుతూ అతిత్వరలోనే ఒక సమావేశం ఏర్పాటు చేసి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని సీఎండీ చెప్పారని రామారావు తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు కె వెంకట్ రెడ్డి, శ్రీనివాసచారి, సత్యారాజ్ స్టీవెన్, వెంపటి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు,అనిల్ కుమార్,స్వామి,శ్రీధర్ పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య ఆశయాలకై పోరాడుతాం - సిపిఎం



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)- భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తికోసం పోరాడి మొదటి అమరుడైన దొడ్డి కొమరయ్య ఆశయాలకోసం పోరాడాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు నబి, మండల పార్టీ కార్యదర్శి ఆలేటి కిరణ్ పిలుపునిచ్చారు. దొడ్డి కొమరయ్య 79 వ వర్ధంతిని పురస్కరించుకొని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆనాడు జరిగిన తెలంగాణ సాయుధ రైతంగా పోరాటంలో నాలుగు వేలమంది ప్రాణాలు అర్పించి 10 వేల ఎకరాలను పంచిన మహా పోరాటమును గుర్తు చేసుకుంటూ అమరుల స్ఫూర్తితో ఉద్యమించాలని పార్టీ కార్యకర్తలకు సూచన చేశారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు టీ. కృష్ణ, మన్యం మోహన్ రావు, వజ్జ సురేష్, ఖాదర్, సభ్యులు సలీం, రాము, సాయి, పద్మ, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం కావాలి

## సవితి తల్లి కన్న తండ్రి నుంచి కాపాడండి

## పువాల సాయి, పువ్వల జ్యోతి




ములకలపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - సవతి తల్లి, తండ్రి నుండి తమని కాపాడాలని అన్న చెల్లెలు అధికారులులను వేడుకుంటున్న సంఘటన ములకలపల్లిలో శుక్రవారం జరిగింది...వివరాల్లోకి వెళితే....మండల కేంద్రంలో ... డిసిసిబి బ్యాంక్ యజమాని పువ్వాల కొండలరావు అయినా తన తండ్రి తమ పోషణలను పట్టించుకోకుండా తమకు అన్యాయం చేస్తున్నాడని కుమారుడు సాయి, కుమార్తె జ్యోతి ఆరోపించారు. వారి సవితి తల్లి తండ్రి పువ్వల సునీతా, కొండల్ రావు నుంచి తమ ఆస్తులను కాపాడి తమకు న్యాయం చేయవలసిందిగా కోరుచున్నారు. బ్యాంకు ద్వారా వచ్చే అద్దెను తమ అనుమతి లేకుండా వారి తండ్రికి అప్పగించవద్దని కోరారు.

# కేటిపిఎస్ 5,6 దశలలో కొణిజేటి రోశయ్య 92 వ జయంతి ఉత్సవాలు



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)- పాల్వంచలో కేటిపిఎస్ 5,6 దశల చీఫ్ ఇంజనీర్ ఎం. ప్రభాకర రావు ఆధ్వర్యంలో బిల్డింగ్ లాంజ్‌లో కొణిజేటి. రోశయ్య 92 వ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చీఫ్ ఇంజనీర్ ఎం. ప్రభాకర రావు హాజరై మాట్లాడుతూ కొణిజేటి. రోశయ్య సాధారణ కుటుంబంలో జన్మించి అంచలంచలుగా ఎదిగి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా, వివిధ రాష్ట్రాల గవర్నర్ పదవులు నిర్వహించిన మహనీయుడని కొనియాడారు.రోశయ్య ముందుచూపు, సమయపాలన, కలుపుగోలు తనం కలిగిన గొప్ప నాయకుడన్నారు. అలాగే వారి జీవితాన్ని మనమందరం ఆదర్శంగా తీసుకొని, కష్టపడి పనిచేసి సంస్థ అభివృద్ధిలో భాగ స్వాములవ్వాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ లు జి వి ధర్మారావు, పి.కృష్ణ, డిప్యూటీ సిసిఏ పి.రామారావు, ఎస్‌పిఎఫ్ ఆర్ఐ డి.కిరణ్, వెల్ఫేర్ ఆఫీసర్ భాగం రాధాకృష్ణ ,ఇంజనీర్లు, కార్మిక సంఘాల ప్రతినిధులు అలాగే ఇంజనీర్లు, కార్మికులు, అధికారులు, ఆర్టిసన్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్కౌట్‌లో పనిచేయుటకు నిరుద్యోగులకు అవకాశాలు

## జిల్లా ఎస్ జిఓ కమిషనర్ గద్దల రమేష్ కీలక ప్రకటన



పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఉన్నటువంటి పాఠశాలలో పనిచేయుటకు ది స్కౌట్,గైడ్స్ ఆర్గనైజేషన్లో స్కౌట్ మాస్టర్స్ కావాలని, భద్రాద్రి జిల్లా స్కౌట్ డిస్ట్రిక్ ఆర్గనైజింగ్ కమిషనర్ గద్దల రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 6న ఉదయం ఆదివారం 10 గంటలకు పాల్వంచలోని మున్సిపల్ ఆఫీస్ పక్కన ఇందిరా మహిళా శక్తి హోటల్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు.ఈ దరఖాస్తు ఇచ్చే వారి వయసు 18-30 ఏళ్ల మధ్య వయసు ఉండి స్త్రీ- పురుషులు కావాలని తెలిపారు. భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా 23 మండలాలలోని పాఠశాలలో పనిచేయుటకు స్కౌట్ మాస్టర్స్ కావాలని, జీతం రూ 18,వేలు ఉంటుందని, విద్యార్హత, ఏదైనా డిగ్రీ పాస్ అయ్యి ఉండాలని తెలిపారు.

# నగరంలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు








**ఖమ్మం (సూర్య బ్యూరో):**
శుక్రవారం ఖమ్మం నగరంలోని పలు రెస్టారెంట్లు, వివిధ రకముల మసాలా దినుసులు (స్పైసెస్), పచ్చళ్ల తయారీ, స్వీట్స్ తయారీ కేంద్రాలపై తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్కోఫోర్స్ బృందం ఆకస్మిక దాడులు నిర్వహించింది. తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ విభాగం ఉన్నతాధికారులు, ఐపిఎం డైరెక్టర్ డాక్టర్ సి. శివలీల ల ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి. జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ రోహిత్ రెడ్డి, పి. స్వాతి, శ్రీషిక, సిహెచ్. లోకేష్, శరత్ లతో కూడిన బృందం ఖమ్మం పట్టణంలోని వైరా రోడ్ లో గల పి ఎస్ కే ఫుడ్స్ అండ్ స్పైసెస్, ఎన్టీఆర్ సర్కిల్ లో గల జీ.పి. రెడ్డి ఘీ స్వీట్ షాప్, ఐస్ క్రీమ్ యూనిట్, పాలమూరు గ్రిల్స్ రెస్టారెంట్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పాలమూరు గ్రిల్స్ రెస్టారెంట్ నందు వంట గది అపరిశుభ్రంగా ఉండడం, రిఫ్రిజిరేటర్, కోల్డ్ ఛాంబర్ లలో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల ప్రకారం సరైన ఉష్ణోగ్రతను మెయిన్ టైన్ చేయకపోవడం, సుమారు 2 వేల రూపాయల విలువ కలిగిన 8 లీటర్ల కాలం చెల్లిన ఫ్రూట్ క్రషెస్, సుమారు 19 వేల రూపాయల విలువ గల 40 కిలోల కాజు, షాజీరా, నూడిల్స్, ఇతర ముడి సరుకులపై లేబుల్ డిఫెక్ట్స్ కలిగి ఉండడం, అపరిశుభ్ర వాతావరణంలో నిల్వ ఉంచిన కూరగాయలను గుర్తించి, హెూటల్ యాజమాన్యం పై ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వి. జ్యోతిర్మయి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తూ, అప్పటికప్పుడే ప్రజల ఆరోగ్యానికి భంగం కలగకూడదని వాటిని ధ్వంసం చేసి ఎఫ్.ఎస్.ఎస్ చట్టాన్ని ఉల్లంఘించినందుకు నోటీసులు జారీ చేయడం జరిగింది. అలాగే వైరా రోడ్ లో గల పిఎస్కే ఫుడ్స్ అండ్ స్పైసెస్ లో విస్తృత తనిఖీలు చేయగా, ఫుడ్ హ్యాండ్లర్స్ ఎటువంటి పరిశుభ్రత ప్రమాణాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం, తయారీ కేంద్రంలో తగిన



లైటింగ్, వెంటిలేషన్ లేకపోవడం, ప్లాస్టిక్ డ్రమ్ములలో పచ్చళ్లను నిల్వ ఉంచడం, ముడి సరుకులు నిల్వ ఉంచడానికి సరైన స్టోరేజ్ సదుపాయాలు లేకపోవడం, ఆహార పదార్థాలు, ముడి సరుకులపై ఈగలు ఉండడం గుర్తించి లేబుల్ డిఫెక్ట్స్ కలిగిన రెడీ టు ఈట్ సేవరిస్, మినపప్పు, రాక్ సాల్ట్ , బెల్లం, నూనె, నెయ్యి, మొదలగు పదార్థాలను గుర్తించి యాజమాన్యం పై ఆగ్రహం వ్యక్తం చేసిన టాస్క్ ఫోర్స్ హెడ్ వీ జ్యోతిర్మయి బృందం వాటిని సీజ్ చేసినట్లు, అనుమానిత శాంపిళ్లను పరీక్ష నిమిత్తం హైదరాబాదులో గల ల్యాబ్ కు పంపించడం జరుగుతుందని టాస్క్ ఫోర్స్ హెడ్ తెలిపారు. ఎఫ్.ఎస్.ఎస్. చట్టం 2006 ఉల్లంఘించినందుకు నోటీసులు జారీ చేశారు. వైరా రోడ్ లో గల ఐబాకో ఐస్ క్రీమ్ యూనిట్లో సరైన పేరుతో లైసెన్స్ లేకపోవడం, అపరిశుభ్ర వాతావరణంలో ఐస్ క్రీములు, చాక్లెట్లు నిల్వ ఉంచడం, తయారీ, ఎక్స్పైరీ డేట్ లను వినియోగదారులకు సరైన విధములో డిస్ ప్లే చేయకపోవడం, అపరిశుభ్ర వాతావరణంలో రిఫ్రిజిరేటర్లలో చాక్లెట్లు ఇతర పదార్థాలను నిల్వ ఉంచడం, సరైన పెస్ట్ కంట్రోల్ పద్ధతులను పాటించకపోవడంతో యాజమాన్యానికి నోటీసులు అందించడం జరిగింది. ఎన్టీఆర్ సర్కిల్ లో గల జిపి రెడ్డి ఘీ స్వీట్స్ లో పూర్తిగా అపరిశుభ్ర వాతావరణంలో కేక్స్ తయారు చేయడం, కేక్స్, ఇతర స్వీట్స్ తయారీలో హానికర రసాయనాలు కలిగినటువంటి రంగులు కలపడం,




ప్లాస్టిక్ బకెట్లలో క్రీమును నిల్వ ఉంచడం, ఈగలతో కూడినటు వంటి కేకు ను నిల్వ ఉంచడం, 20 వేల రూపాయల విలువగల ఐదు కిలోల కాలం చెల్లిన చెర్రీస్, ఫ్రూట్ క్రషెస్, గుర్తించి వాటని ప్రజారోగ్యం నిమిత్తం అక్కడికక్కడే ధ్వంసం చేయడం జరిగింది. లేబుల్ డిఫెక్ట్స్ కలిగిన సుమారు 30 వేల రూపాయల విలువ గల 15 కిలోల కన్ఫెక్షనరీ పదార్థాలు, డ్రై ఫ్రూట్స్, మిస్సలేనియస్ పదార్థాలను సీజ్ చేయడం జరిగింది. ఈ రకమైన ప్రజారోగ్యంతో చెలగాటమాడే ఆహార తయారీదారులు, ఆహారం అమ్మేవారు ఆహార పరిరక్షణ ప్రమాణాలను పాటించి, ఫుడ్ సేఫ్టీ నిబంధనలకు అనుగుణంగా ఆహారాన్ని ప్రజలకు విక్రయించాలని హెచ్చరిస్తూ లేనియెడల చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తూ, అవసరమైతే సంబంధిత శాఖ సహాయంతో సీజ్ కూడా చేస్తామని హెచ్చరించడం జరి గింది. ఆహారాన్ని తయారు చేసి, నిలువ చేసి, రవాణా చేసి ప్రజ లకు అమ్మే వ్యాపారస్తులు కల్తీల పట్ల అవగాహన పెంచు కోవాలని, ప్రజలకు స్వచ్ఛమైన శుచి, శుభ్రత గల ఆహార పదార్థాలను, ఆహార వ్యాపారులు సరైన బాధ్యతతో వ్యవహరించాలని, సురక్షితమైన కల్తీ లేని ఆహారాన్ని ప్రజలకు అందించవలసిందిగా వ్యాపారస్తులను టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వంకాయలపాటి జ్యోతిర్మయి సూచించారు. ఈ నిబంధనలు పాటించని యెడల చట్ట ప్రకారం శిక్షకు గురి కాబడతారని హెచ్చరించడం జరిగింది. ఈ టాస్క్ ఫోర్స్ దాడులలో అధికారులతో పాటు పలువురు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# మున్నేరు లోతట్టు ప్రాంతాల్లో నష్ట నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-అన్ని శాఖల యంత్రాంగం సమన్వయంతో కలిసి పని చేయాలి**
**-గత అనుభవాలను దృష్టా మరిన్ని పునరావాస కేంద్రాల ఏర్పాటు**
**-మున్నేరు లోతట్టు ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్**





ఖమ్మం (సూర్య బ్యూరో):
మున్నేరు వరదలలో లోతట్టు ప్రాంతాలలో ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని మున్నేరు లోతట్టు ప్రాంతాలను జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పర్యటించారు. కాల్వ ఒడ్డు మున్నేరు బ్రిడ్జి, బొక్కలగడ్డ, వినాయక నిమజ్జన ఘాట్ ప్రాంతం, ప్రకాష్ నగర్, జలగంనగర్ తదితర ప్రాంతాలను రాబోయే వరద ప్రభావం విపత్తు నిర్వహణపై ఎస్డీఆర్ఫ్ బృందాలు, రెవెన్యూ, ఇర్రిగేషన్, పంచాయతీ రాజ్, పోలీస్, మునిసిపల్ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రానున్న వర్షాకాలంలో భారీ వర్షాలు, వరదల పట్ల ముందస్తు సన్నద్ధతపై కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, విపత్తుల పట్ల ముందస్తు ఏర్పాట్లతో అధికారులు సన్నద్ధంగా ఉండాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ప్రజలకు కష్టం కలగకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. వర్షాలు వచ్చినప్పుడు ముంపు ప్రాంతాలు, ప్రమాదకర నీటి వనరుల పట్ల ముందస్తుగా మ్యాపింగ్ చేసుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఎక్కడ ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయో గుర్తించి, వాటిని సరిదిద్దాలన్నారు. ఆపద మిత్ర క్రింద యువతి, యువకులను గుర్తించి విపత్తు నిర్వహణపై శిక్షణ ఇచ్చినట్లు, జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో 139, పట్టణ ప్రాంతాల్లో 161 మంది యువతను నియమించినట్లు, ప్రజలకు వారి సేవలు అందించాలని సూచించారు. అధికారులు, ఆపదమిత్ర, ఫిషర్ మెన్, ఈతగాళ్లతో సమన్వయం చేసుకొని చర్యలు తీసుకోవాలని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ప్రమాదకర మేజర్ రోడ్లను ముందస్తుగా ఆర్టీసీ బస్సులతో బ్లాక్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, పర్యాటకులను ప్రమాదకర ప్రదేశాల్లో ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండి ముంపు ప్రాంతాల్లో ఉన్న మేజర్ టవర్ లకు ఏమైనా ఇబ్బందులు కలిగే సూచనలు ఉన్నచోట ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కేంద్రంలో 1077 నెంబర్ తో కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని తెలిపారు. గత సంవత్సరం వచ్చిన భారీ వరదల నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో 3 నెలల పాటు ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా రిహాబిలిటేషన్ సెంటర్ లను ముందుగా గుర్తించాలని, అవసరమైన పక్షంలో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లను కూడా రిహాబిలిటేషన్ సెంటర్ గా ఏర్పాటు చేయాలని అన్నారు. వాతావరణ శాఖ నుంచి వరద ముప్పు ఉందని హెచ్చరిక రాగానే జిల్లాలో వరద సమయంలో అవసరమైన బోట్లు, రోప్స్, లైఫ్ జాకెట్, మైక్స్, లైట్లు, జేసిబి , క్లినింగ్ ఎక్విప్మెంట్ మొదలగు సామాగ్రి డివిజన్, గ్రామం వారీగా అందుబాటులో పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, సహాయ మున్సిపల్ కమీషనర్ సంపత్ కుమార్, తహసీల్దారు సైదులు, రాంప్రసాద్, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఎంపీడివో కుమార్, ఎన్డిఆర్ఎఫ్ బృందం సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో లస్కర్ మృతి



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
మండలంలోని రావినూతల గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో లస్కర్ మృతి చెందాడు. వివరాలు వెళ్తే కలకోట గ్రామానికి చెందిన యంగల అప్పయ్య (50) గతంలో వీఆర్ఏ గా పని చేశాడు. ఇటీవల ఇరిగేషన్ శాఖలో బోనకల్ సబ్ డివిజన్ పరిధిలో లస్కర్ గా పనిచేస్తున్నాడు. విధుల్లో భాగంగా తన స్వగ్రామం కలకోట నుండి బోనకల్ వైపుకు ద్విచక్ర వాహనంపై వస్తుండగా గేదె అడ్డు రావడంతో సుబాబుల్ లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ తగిలి కిందపడ్డాడు. తీవ్ర గాయాలు కాగా బోనకల్ పి హెచ్ సి కి తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు ఈ సంఘటనపై ఎస్సై పొదిలి వెంకన్న కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**లస్కర్ మృతి పట్ల ఇరిగేషన్ అధికారుల దిగ్భ్రాంతి**
రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన లస్కర్ యంగల అప్పయ్య మృతదేహాన్ని ఇరిగేషన్ శాఖ ఈఈ రామకృష్ణ, డిఈఈ తమ్మారపు వెంకటేశ్వరరావు, ఏఈ రాజేష్, వర్క్ ఇన్స్పెక్టర్ రమణా రెడ్డి లు సందర్శించి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అప్పయ్య మృతి పట్ల వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## మున్నేరు లోతట్టు ప్రాంతాల్లో నష్ట నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-అన్ని శాఖల యంత్రాంగం సమన్వయంతో కలిసి పని చేయాలి**
**-గత అనుభవాలను దృష్టా మరిన్ని పునరావాస కేంద్రాల ఏర్పాటు**
**-మున్నేరు లోతట్టు ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్**




**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్ :**
మున్నేరు వరదలలో లోతట్టు ప్రాంతాలలో ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని మున్నేరు లోతట్టు ప్రాంతాలను జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పర్యటించారు. కాల్వ ఒడ్డు మున్నేరు బ్రిడ్జి, బొక్కలగడ్డ, వినాయక నిమజ్జన ఘాట్ ప్రాంతం, ప్రకాష్ నగర్, జలగంనగర్ తదితర ప్రాంతాలను రాబోయే వరద ప్రభావం విపత్తు నిర్వహణపై ఎస్డీఆర్ఫ్ బృందాలు, రెవెన్యూ, ఇర్రిగేషన్, పంచాయతీ రాజ్, పోలీస్, మునిసిపల్ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రానున్న వర్షాకాలంలో భారీ వర్షాలు, వరదల పట్ల ముందస్తు సన్నద్ధతపై కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, విపత్తుల పట్ల ముందస్తు ఏర్పాట్లతో అధికారులు సన్నద్ధంగా ఉండాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ప్రజలకు కష్టం కలగకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. వర్షాలు వచ్చినప్పుడు ముంపు ప్రాంతాలు, ప్రమాదకర నీటి వనరుల పట్ల ముందస్తుగా మ్యాపింగ్ చేసుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఎక్కడ ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయో గుర్తించి, వాటిని సరిదిద్దాలన్నారు. ఆపద మిత్ర క్రింద యువతి, యువకులను గుర్తించి విపత్తు నిర్వహణపై శిక్షణ ఇచ్చినట్లు, జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో 139, పట్టణ ప్రాంతాల్లో 161 మంది యువతను నియమించినట్లు, ప్రజలకు వారి సేవలు అందించాలని సూచించారు. అధికారులు, ఆపదమిత్ర, ఫిషర్ మెన్, ఈతగాళ్లతో సమన్వయం చేసుకొని చర్యలు తీసుకోవాలని అన్నారు. గత అనుభ వాలను దృష్టిలో పెట్టుకొని ప్రమాదకర మేజర్ రోడ్లను ముందస్తుగా ఆర్టీసీ బస్సు లతో బ్లాక్ చేసే విధంగా చర్యలు తీసుకో వాలని, పర్యాటకులను ప్రమాదకర ప్రదేశాల్లో ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండి ముంపు ప్రాంతాల్లో ఉన్న మేజర్ టవర్ లకు ఏమైనా ఇబ్బందులు కలిగే సూచనలు ఉన్నచోట ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.జిల్లా కేంద్రంలో 1077 నెంబర్ తో కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని తెలిపారు. గత సంవత్సరం వచ్చిన భారీ వరదల నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో 3 నెలల పాటు ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా రిహాబిలిటేషన్ సెంటర్ లను ముందుగా గుర్తించాలని, అవసరమైన పక్షంలో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లను కూడా రిహాబిలిటేషన్ సెంటర్ గా ఏర్పాటు చేయాలని అన్నారు. వాతావరణ శాఖ నుంచి వరద ముప్పు ఉందని హెచ్చరిక రాగానే జిల్లాలో వరద సమయంలో అవసరమైన బోట్లు, రోప్స్, లైఫ్ జాకెట్, మైక్స్, లైట్లు, జేసిబి , క్లినింగ్ ఎక్విప్మెంట్ మొదలగు సామాగ్రి డివిజన్, గ్రామం వారీగా అందుబాటులో పెట్టాలని అన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, సహాయ మున్సిపల్ కమీషనర్ సంపత్ కుమార్, తహసీల్దారు సైదులు, రాంప్రసాద్, ఆర్ ఐ క్రాంతి,ప్రసాద్,ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ ఆళ్ల శ్రీనివాస రెడ్డి, ఎంపీడివో కుమార్, ఎన్డిఆర్ఎఫ్ బృందం సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి వన మహోత్సవం






**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**
గత వారం రోజులుగా త్రివేణి విద్యార్థులు తమ పరిసర ప్రాంతాల్లో మరియు స్కూల్ ఆవరణలో మొక్కలు నాటుతూ ప్రకృతి పట్ల తమకు ఉన్న బాధ్యతను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా త్రివేణి విద్యా సంస్థల అధిపతి డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారు మాట్లాడుతూ వన మహోత్సవాన్ని జీవిత ఉత్సవంగా భావిస్తారు. వన మహోత్సవాన్ని ప్రారంభించడం వెనుక ఉన్న నినాదం భూమి తల్లిని కాపాడటం. అందుకే దీనిని వన మహోత్సవం అని పిలుస్తారు. మన భూమికి మరిన్ని చెట్లను నాటడం ఎంత అవసరమో మనందరికీ తెలుసు. ప్రజలు ఇళ్ళు, కార్యాలయం, పాఠశాల, కళాశాలలు మొదలైన వాటిలో చెట్లను నాటాలి అని తెలియజేశారు. త్రివేణి సైన్స్ ఆఫీసర్ సుబ్బారావు గారు మాట్లాడుతూ ఈ పండుగ మన భూమికి, పర్యావరణానికి నేరుగా సంబంధించినది కాబట్టి జరుపుకోవడం చాలా ముఖ్యం. జనాభా చాలా వేగంగా పెరుగుతోంది. మనం అభివృద్ధిలో మునిగి ఉన్నాం కానీ అభివృద్ధి మరియు పర్యావరణం మధ్య సమతుల్యతను కాపాడుకోవడంపై శ్రద్ధ చూపడం లేదు. చెట్లు మన పర్యావరణానికి మూలం మరియు అత్యుత్తమ ఫలితాలను తీసుకురావడానికి మనం ఉత్తమ ప్రయత్నాలు చేయాలి అని తెలియజేశారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణం, ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యల్లో ప్రధానమైంది. మనిషి మనుగడను చిన్నాభిన్నం చేస్తుంది. అధిక ఉష్ణోగ్రతలు, అకాల వర్షాలు, వడగాల్పులు సహా ప్రకృతి విపత్తులుతో పాటు మరెన్నో వాతావరణ సమస్యలకు పర్యావరణమే కారణం. మరి అలాంటి పర్యావరణం పరిరక్షణకు మొక్కల పెంపకమే పరిష్కారం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా త్రివేణి విద్యార్థులు మొక్కలు నాటడమే కాకుండా వాటి బాధ్యతను స్వీకరిస్తామని కూడా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతి చిన్నారి నవ్వు వెనుక.. డాక్టర్ కూరపాటి..

**- 10 లక్షలపైగా చిన్నారులను కాపాడిన డాక్టర్ కూరపాటిని ఘనంగా సత్కరించిన టి డబ్ల్యూ జె యఫ్**



**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**
వైద్య వృత్తి సేవగా మారితే అది దేవతల పనిగా పరిగణించాలి. అలాంటి జీవమయమైన సేవారూపమే ఖమ్మంకు చెందిన ప్రముఖ చిన్నపిల్లల వైద్యనిపుణులు, బాలబంధు, వైద్యరత్న అవార్డు గ్రహీత డాక్టర్ కూరపాటి ప్రదీప్.తలసీమియా, ఇతర సంక్లిష్ట రక్త సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వేలాది చిన్నారులకు వైద్యంగా, వారి కుటుంబాలకు ఆసరాగా నిలిచిన డాక్టర్ కూరపాటిని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టి డబ్ల్యూ జె యఫ్) జిల్లా కమిటీ ఘనంగా సత్కరించింది. డాక్టర్ కూరపాటికి సయ్యద్ ఖదీర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని బహూకరించారు. కూరపాటి వైద్యశాల వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మంలో జరిగిన ఈ కార్యక్రమంలో శాలువా కప్పి, జ్ఞాపికలు అందించి ఆయన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా టి డబ్ల్యూ జె యఫ్ నేత సయ్యద్ ఖదీర్ మాట్లాడుతూ,నవజాత శిశువుల నాడిని పట్టి ప్రాణాలు నిలిపి, వారి జీవితాలలో వెలుగులు నింపే డైనమిక్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ సేవలు అమూల్యమైనవని, 14 సంవత్సరాలుగా 10 లక్షలకు పైగా, చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడారని, డాక్టర్ కూరపాటి వైద్య సేవలు మాటల్లో చెప్పలేనివని సయ్యద్ ఖదీర్ అన్నారు.డాక్టర్ కూరపాటి కేవలం వైద్యుడిగానే కాకుండా, ఒక మానవతావాదిగా, సేవా దృక్పథంతో చిన్నారుల ఆరోగ్య భద్రతకు అంకితమయ్యారు డాక్టర్ కూరపాటి... చిన్నారి కన్నీటి వెనుక ఉండే బాధను తనదిగా భావించి, పరిష్కారం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన వైద్యుడిగా ఆయన ప్రశంసలందు కుంటున్నారు.ఈ సందర్భంగా టి డబ్ల్యూ జె యఫ్ సీనియర్ నాయకులు దువ్వా సాగర్, కూరాకుల గోపి, మాధవ్, రవికిరణ్, జానీపాషా మాట్లాడుతూ "డాక్టర్ కూరపాటి ప్రదీప్ సేవలు సమాజానికి ఆదర్శం అని, రాబోయే రోజుల్లో ఆయన సేవలు మరింత విస్తరించి, ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## తెలంగాణ నారాయణ స్కూల్ -నైతిక విలువలపై ప్రత్యేక సెమినార్




**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**
స్థానిక వీడియోస్ కాలనీలోని తెలంగాణ నారాయణ స్కూల్ నందు విద్యార్థిని , విద్యార్థులకు నైతిక విలువలు , కుటుంబ విలువలపై ప్రత్యేక సెమినార్లను నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా ఇస్కాన్ తిరుపతి సెంటర్ హెడ్ శ్రీ నిత్య ముక్త దాస్ పాల్గొన్నారు . విద్యార్థి దశలోనే కుటుంబ విలువలు , సామాజిక విలువలు తెలుసుకుంటేనే భవిష్యత్తులో అన్ని రంగాల్లో పైకి వెళ్ళవచ్చని ప్రభుదాస్ తెలియజేశారు . సమాజంలో వివిధ రకాల సమస్యలను ఆధ్యాత్మిక ద్వారా ఎదురుకోవచ్చని , తల్లిదండ్రుల పట్ల , కుటుంబం పట్ల , సమాజం పట్ల బాధ్యతగా ఉండాలని వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని వివిధ కథల ద్వారా తెలియపరచడం జరిగింది . ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు చంద్రశేఖర్ , నాగ పవన్ , ఖమ్మం ఇస్కాన్ బాధ్యులు శ్రీ కిషోర్ ప్రభు , ప్రిన్సిపాల్ వర్మ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వైరా నియోజకవర్గంలో అర్హులకు దక్కని ఇందిరమ్మ ఇల్లు..

**-కాంగ్రెస్ నాయకులకే ఇందిరమ్మ మంజూరి పత్రాలు..**
**-వైరా మున్సిపాలిటీ ఒకటో వార్డులో నిరుపేద మహిళకు దక్కని ఇందిరమ్మ ఇల్లు..**
**ఏకపక్షంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకులు..**
**ఆరోపిస్తున్న స్థానిక మహిళలు..**





(వైరా టౌన్ సూర్య న్యూస్ ):- వైరా మున్సిపాలిటీ పరిధిలోని అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయలేదని ఆరోపిస్తూ వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులో స్థానిక హనుమాన్ బజార్ బీసీ కాలనీలో నిరుపేద మహిళ తమ్మిశెట్టి లక్ష్మి ఇంటిముందు నిల్చోని వినూత్న నిరసన చేపట్టారు ఒకటో వార్డుకు చెందిన తమ్మిశెట్టి లక్ష్మి గత 25సంవత్సరాలుగా గుడిసెలో నివసిస్తుంది స్థానికంగా దరఖాస్తు చేసుకున్న మహిళ మున్సిపల్ అధికారులు అర్హురాలిగా ప్రకటించి ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేశారు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అర్హులైన ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరి పత్రాలను అందజేశారు కాంగ్రెస్ నాయకుల ప్రోత్సలంతో అర్హులైన నిరుపేద మహిళకు కేటాయించిన ఇల్లును రద్దు చేయడంతో మహిళ బోరున విలపిస్తూ స్థానికులకు తెలపడంతో స్పందించిన స్థానిక మహిళలు లక్ష్మి గుడిసె ముందు నుంచొని నిరుపేద మహిళకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని కాంగ్రెస్ నాయకులు ఇలాంటి రాజకీయాలు చేయకూడదని తక్షణమే స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఇందిరమ్మ ఇల్లు తమ్మిశెట్టి లక్ష్మికి కేటాయించాలని కోరారు గత మూడు సంవత్సరాల క్రితం లక్ష్మి భర్త వెంకన్న అనారోగ్యంతో మృతి చెందడంతో అనారోగ్యంతో బాధపడుతున్న లక్ష్మికి పింఛను కూడా రావడం లేదు తక్షణమే ఇందిరమ్మ ఇల్లు కేటాయి ంచేందుకు అధికారులు ప్రజాప్రతి నిధులు స్పంది ంచాలని స్థానిక మహిళలు కోరుతున్నారు.

# జర్నలిస్ట్ ని పరామర్శించిన కల్లూరు మండల అధికారులు..





కల్లూరు జూలై04( సూర్య న్యూస్) నిరంతరం వార్తల సేకరణలో ప్రజలకు అధికారులకు ఎప్పటికప్పుడు వార్తల సేకరించి సమస్యలు పరిష్కారానికి మార్గ సూచికగా విలేకరి యొక్క గొప్ప తనాన్ని చాటే విధంగా ఎంతో కృషి చేయటం అభినందనీయమని కల్లూరు ఎంపీ ఓ రంజిత్ కుమార్ అన్నారు. శుక్రవారం కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ నగర్ లోని మన తెలంగాణ రిపోర్టర్ ఉబ్బన బాబురావు ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో కుడికాలు తీవ్ర గాయమై చికిత్స పొందుతున్న తరుణంలో అంబేద్కర్ నగర్లోని తన స్వగృహంలో విలేకరిని పరామర్శించి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు త్వరగా కోలుకోవాలని ప్రజలకు ప్రభుత్వాలకు మండల అధికారులకు వారి దగ్గర నిలిచే విలేకరిని నిరంతరం ఎంతో కష్టపడుతుంటారని అట్టివారికి రోడ్డు ప్రమాదాలు చిన్న చిన్న ప్రమాదాలు సంభవిస్తూనే ఉంటాయని దానిలో భాగంగా భారీ ప్రమాదం నుండి బయటపడటం చాలా గొప్పతనం అని మనం చేసిన మంచి పని మనకు దేవుడు సహాయపడతాడు అంటూ పలువురు వ్యక్తం చేశారు, కల్లూరు మండలం గ్రామపంచాయతీ సెక్రటరీలు మరియు మండల పరిషత్ సిబ్బంది మండల అధికారులు స్థానికులు కుటుంబ సభ్యులు తదితరులు పరామర్శించారు.

# ఆసుపత్రిలో సమస్యలు పరిష్కరించాలి - ఐద్వా



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.... ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అఖిలభారత ప్రజా తంత్ర మహిళా సంఘం (ఐద్వా) విజ్ఞప్తి చేశారు. పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆస్పత్రి నూతన భవనంలోకి వెంటనే మార్చాలని, ఖాళీగా ఉన్న వైద్య పోస్టులు వెంటనే భర్తీ చేయాలని ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు శీలం పకీరమ్మ ,మండల కార్యదర్శి మిట్టపల్లి నాగమణి గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై సర్వే నిర్వహించారు. పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆస్పత్రి నూతన భవనంలోకి వెంటనే మార్చాలని కోరారు. ఖాళీగా ఉన్న వైద్య పోస్టులు వెంటనే భర్తీ చేయాలని ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు శీలం పకీరమ్మ ,మండల కార్యదర్శి మిట్టపల్లి నాగమణి గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగుల ఇబ్బందులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల వైద్యాధికారి దృష్టికి సమస్యలను తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రారంభం కావడంతో ఆస్పత్రిలో రోగులతాకిడి పెరుగుతున్న దృష్ట్యా రోగుల అవసరాలకు తగినట్లుగా ఆసుపత్రిలో సౌకర్యాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారని అన్నారు.ఆసుపత్రి సమస్యలను పరిష్కరించాలని అన్ని గ్రామాల్లో వైద్య క్యాంపులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి ఆర్టీసీ బస్టాండ్కు దూరంగా ఉండటం వల్ల రిక్వెస్ట్ స్టాప్ పెట్టి బస్సులు ఆపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు జాజిరి జ్యోతి రత్నకుమారి, తన్నీరు కృష్ణవేణి, ఐద్వా మండల ఉపాధ్యక్షురాలు మర్రి రజిని, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావు, తడికమళ్ళ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా ఆసుపత్రిలో రోగుల ఇబ్బందులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు అనంతరం మండల వైద్యాధికారి దృష్టికి సమస్యలను తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రారంభం కావడంతో ఆస్పత్రిలో రోగులతాకిడి పెరుగుతున్న దృష్ట్యా రోగుల అవసరాలకు తగినట్లుగా ఆసుపత్రిలో సౌకర్యాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఆసుపత్రిలో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించాలని అదేవిధంగా అన్ని గ్రామాల్లో వైద్య క్యాంపులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి ఆర్టీసీ బస్టాండ్కు దూరంగా ఉండటం వల్ల రిక్వెస్ట్ స్టాప్ పెట్టి బస్సులు ఆపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు జాజిరి జ్యోతి రత్నకుమారి తన్నీరు కృష్ణవేణి ఐద్వా మండల ఉపాధ్యక్షురాలు మర్రి రజిని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావు తడికమళ్ళ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ఆదరణ సేవ ఫౌండేషన్‌లో పుట్టినరోజు సందర్భంగా అన్నదానం





మధిర సూర్య మేజర్ న్యూస్ మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ నందు మధిర నియోజకవర్గ మాజీ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ గద్దం భద్రయ్య పుట్టినరోజు సందర్భంగా వారి సతీమణి కుమారులు కోడళ్ళు మనవళ్ళ మనవరాలు సహకారంతో వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి పండ్లు స్వీట్లు పంచి అన్నదాన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన గద్దం భద్రయ్య కి ప్రత్యేక ధన్యవాదాలు పుట్టినరోజు శుభాకాంక్షలు ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని భగవంతుని కోరుకున్నారు .ఈ కార్యక్రమంలో గద్దం భద్రయ్య, గద్దం రమేష్ కే జనార్దన్ రావు గూడురు నాగిరెడ్డి పాల్గొన్నారు

# కాంగ్రెస్ సభకు భారీగా తరలిన మండల కాంగ్రెస్ శ్రేణులు.....



చింతకాని సూర్య మేజర్ న్యూస్:- తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక,విద్యుత్, ప్రణాళిక శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు శుక్రవారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో దేశంలో తొలిసారిగా గ్రామస్థాయి కాంగ్రెస్ అధ్యక్షులతో ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తో నేరుగా సమావేశం అయ్యేందుకు మరియు భారీ బహిరంగ పాల్గొనేందుకు చింతకాని మండలం నుంచి భారీగా పార్టీ కార్యకర్తలు తరలి వెళ్లారు. కార్యకర్తలు వెళుతున్న బస్సును మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వివిధ అనుబంధ సంఘ అధ్యక్షులు,మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేరువంచ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు బహూకరణ





కల్లూరు సూర్య న్యూస్ జూలై 4 : మండలంలోని పేరువంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నటువంటి విద్యార్థినీ విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి సంబంధించి ప్లేట్లు గ్లాసులను ఆ పాఠశాల పూర్వ విద్యార్థిని మెదక్ ఎక్సైజ్ సీఐ మేచర్ల రాధా శుక్రవారం బహూకరించారు అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ పూర్వ విద్యార్థిని మేచర్లరాధా అక్కయ్య మేచర్ల సుజాత జ్ఞాపకార్థం గా గ్లాసులు ప్లేట్లు అందించినట్లు ఎక్సైజ్ సి ఐ మేచర్ల రాధా తెలిపారు. ప్లేట్లు, గ్లాసులు అందించి హై స్కూల్ విద్యార్థులకు విందు భోజనం ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని మేచర్ల రాధా ఆకాంక్షించారు. మాదకద్రవ్యాలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని విద్యార్థులను కోరారు. ఈ సందర్భంగా హై స్కూల్ ఉపాధ్యాయులు సిఐ మేచర్ల రాధను , తల్లిదండ్రులు మల్లేశ్వరరావు, మరియమ్మలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ రావు,ఉపాధ్యాయులు ఎండి మౌలాలి, జ్యోతి, సర్వేశ్వరరావు, విశ్రాంత ఉపాధ్యాయుడు కీసర వీరమోహన్ రెడ్డిపాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్రం కార్మికుల హక్కులను కాలరాయాలని చూస్తోంది

## -కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిని ఎండగడుదాం, -సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ పిలుపు

## -ఈనెల 9 జరగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**



మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో శుక్రవారం సిఐటియు జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాయాలని చూస్తోందని, అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ లను అమలు చేయాలని చూస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న మొండి వైఖరిని సంఘటిత అసంఘటిత కార్మికులు తీవ్రంగా వ్యతిరేకిస్తు న్నారని పేర్కొన్నారు. 4లేబర్ కోడ్ లను ఎత్తివేయాలని, కార్మికుల హక్కులుగా ఉన్న కార్మిక చట్టాలను కొనసాగించాలన్నారు. కేంద్రంలో మూడవ దఫా అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం సంస్కరణల పేరుతో కార్మికుల హక్కులను హరించె ప్రయత్నం చేస్తుందన్నారు. చికాగో నగర అమరుల త్యాగం సాక్షిగా సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని బిజెపి ప్రభుత్వం రద్దు చేసి 12 గంటల పని విధానాన్ని కార్మికులపై బలవంతంగా రుద్దాలని చూస్తుందని ఆరోపించారు .అంగ న్వాడి,ఆశ,గ్రామపంచాయతీ,అసంఘటిత రంగ కార్మికులతో వెట్టి చాకిరీ చేయించుకుంటూ కనీస వేతనాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. కేంద్రం తెచ్చిన లేబర్ కోడ్ లతో కార్మికులకు ఎలాంటి ప్రయోజనం చేకూరదని అన్నారు. వందేళ్ళ చరిత్ర కలిగిన కార్మికుల చట్టాలను కేంద్రం ప్రభుత్వం రద్దు చేసి వాటి స్థానంలో లేబర్ కోడ్ లను తీసుకువచ్చి దేశంలో ఉన్న 40 కోట్ల మంది కార్మికులతో వెట్టి చాకిరి చేయించాలని చూస్తుందన్నారు. దేశ సంపద అదాని,అంబానీలకు దోచి పెడుతూ కార్పొరేట్ సంస్థలకు



అనుకూలమైనటువంటి విధానాలు తీసుకువచ్చి ప్రత్యక్షంగా కార్మికులపై పని భారాన్ని పెంచి పరోక్షంగా కార్పొరేటర్లకు లబ్ధిచేకూరెలా కేంద్రం వ్యవహారిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరు సరైంది కాదని యావత్ కార్మిక లోకం ఈ పరిణామాన్ని తీవ్రంగా వెతిరేకిస్తుందన్నారు. వారి సమస్యల పరిష్కారం కొరకు నెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని తెలిపారు. సమ్మెలో జూలూరుపాడు మండలంలోని సంఘటిత అసంఘటిత రంగ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రమేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఆశా వర్కర్ జిల్లా నాయకురాలు పూనమ్ ఝాన్సీ, సిఐటియు గ్రామపంచాయతీ జిల్లా నాయకులు భూక్య ఇరియా, అంగన్వాడి సిఐటియు నాయకురాలు సీతామాలక్ష్మి, కార్మికులు నీలిమ, మణి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు యాసా నరేష్, కెవిపిఎస్ మండల నాయకులు గార్లపాటి వెంకటి, రైతు సంఘం నాయకులు బొల్లి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల నిలయంగా మారిన ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రి

## -ఆసుపత్రిలో పర్మినెంట్ సూపరింటెండెంట్ ను నియమించాలి

## -అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలి, -ఐద్వా సర్వే లో తేలిన అనేక లోటుపాట్లు



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-**

ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రి నీ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిగా అబ్ గ్రేడ్ చేసినప్పటికీ సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతుంది. ప్రతిరోజు సుమారు ఐదారు వందల ఓపి వస్తున్నప్పటికీ అన్ని రకాల మందులు లేక డాక్టర్లు బయటి మందులు షాపులకు రాస్తున్నారు. ఈ మేరకు ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలపై అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ( ఐద్వా) మండల కార్యదర్శి ఆలేటి సంధ్య ఆధ్వర్యంలో తాండ్ర రామారావు కాంతమ్మ, పి లక్ష్మి, మన్యం మమత, కదారి వెంకటమ్మలు సర్వే నిర్వహించారు. అసలే ఇల్లందు వెనుక పడ్డ ప్రాంతం చుట్టుపక్కల ఉన్న గిరిజన గ్రామాల నుండి అస్తమానం రోగులు ఈ ఆస్పత్రికి వస్తుంటారు. కొన్ని రోగాలకు మందులు లేకపోవడంతో బయట మెడికల్ షాప్ లోకి వెళ్లి కొనుక్కోవాలంటే ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా ఇంత పెద్ద ఆసుపత్రికి పెర్మనెంట్ సూపరిండెండెంట్ లేదని, తాత్కా



లికంగా విధులు నిర్వహిస్తున్న ఇన్చార్జి సూపరింటెండెంట్ ప్రైవేట్ గా బయట ఆసుపత్రిని ఏర్పాటు చేసుకుని రోగులకు అందుబాటులో ఉండటం లేదని ఐద్వా నాయకురాలు ఆరోపిస్తున్నారు. ఆసుపత్రిలో 16 మంది డాక్టర్లు ఉన్నప్పటికీ ఎని మిది మంది మాత్రమే విధులు నిర్వహి స్తున్నారని అన్నారు. అదేవిధంగా ఆసుపత్రిలో అంబులెన్స్ సౌకర్యం లేక రోగులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించవలసి వస్తున్నదని కాబట్టి వెంటనే ఆసుపత్రికి ఒక అంబులెన్స్ ను మంజూరు చేయాలని వారు కోరారు. అసలే ఇది వర్షాకాలం సీజన్ కాబట్టి వైద్యులు 24 గంటలు రోగులకు అందు బాటులో ఉండాలని, చుట్టుపక్కల అనేక గ్రామాల నుండి వందల సంఖ్యలో రోగులు వస్తుంటారు కాబట్టి పరిస రాలను శుభ్రంగా ఉంచాలని వారు కోరారు. అదేవిధంగా షుగర్ వ్యాధి గ్రస్తులకు ఇన్సులిన్ మందులు అందుబాటులో లేకపోవడం వల్ల వారు అనేక ఇబ్బందులు పడుతున్నారని కాబట్టి తక్షణమే జిల్లా వైద్యాధి కారులను స్పందించి ఇన్సులిన్ ను ఇల్లందు ఆసుపత్రిలో అందుబాటులో ఉంచాలన్నారు. అస్పత్రిలోని సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఐద్వా ఆధ్వర్యంలో పోరాటాల నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

# డిఎస్పి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన మాల మహానాడు నాయకులు

**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)-**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ పుట్టినరోజు సందర్భంగా మాల మహానాడు నాయకులు శుక్రవారం వారి కార్యాలయానికి వెళ్లి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పూల. రవీందర్ మాట్లాడుతూ కొత్తగూడెం డివిజన్ లో డిఎస్పి లా అండ్ ఆర్డర్ ను పరిరక్షిస్తూ పోలీస్ శాఖలో మంచికి మారుపేరుగా , నీతికి నిజాయితీకి నిలువెత్తు ఆదర్శమని కొనియాడారు. ఎస్సీ ఎస్టీల పట్ల వారి అభ్యున్నతి కొరకు వారు ఆత్మ గౌరవం తో జీవించేలా పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న డిఎస్పీ అబ్దుల్ రహమాన్ నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొప్పురి. నవతన్, జోగు రమాదేవి గంధం కల్పన మాధవి లత బద్దం. స్వర్ణలత సారిక. శివ,బడికల. శ్రావణ్, పి.ఎన్. మూర్తి, తాడి భాగ్యరాజ్ తదితర మాలమహానాడు నాయకులు పాల్గొన్నారు.

# ప్రముఖ సాఫ్ట్ వేర్ సంస్థ ఇన్ఫోసిస్‌కు ఐదుగురు యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక





**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**

ప్రముఖ సాఫ్ట్ వేర్ దిగ్గజ సంస్థ ఇన్ఫోసిస్ లిమిటెడ్ కు తమ కళాశాలకు చెందిన 5గురు విద్యార్థిను లు ఎంపికై నట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. హైదరాబాద్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్యాంపస్ ఫూల్ డ్రైవ్ లో తమ విద్యార్థినులు అద్భుత ప్రతిభను కనబరచారని, జిల్లాలోని అత్యధికంగా 5గురు ఎంపికవ్వడం తమకు గర్వకారణమని కృష్ణ తెలిపారు. గురువారం ఎంపిక పత్రాలను అందుకున్న సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కృష్ణ మాట్లాడుతూ అటానమస్ హోదాను సాధించిన అనంతరం తమ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను అందించడం ద్వారా ఈ ఫలితాలు సాధించగలిగామని వారు తెలిపారు. వివిధ దశలలో నిర్వహించిన ఎంపికల పరీక్షలలో మొదట ఆన్లైన్ టెస్టో 9 మంది ఎంపిక అవ్వగా, చివరి హెచ్. ఆర్. రౌండ్లో 5 గురు అర్హత సాధించారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులు 6 నెలల పాటు శిక్షణలో భాగంగా 3.60 లక్షల రూపాయలు అందుకుంటారని, తదనంతరం 9 లక్షల పై చిలుకు వార్షిక ఆధాయం పొందుతారని వారు తెలిపారు. 50కు పైగా అభివృద్ధి చెందిన దేశాలలో విస్తరించిన సాఫ్ట్వేర్ సంస్థ ఇన్ఫోసిస్ లో తమ కళాశాల విద్యార్థినులు సిస్టమ్ ఇంజనీర్ గా ఎంపిక అవ్వడం తమ కళాశాలకు గర్వకారణమని కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ తెలంగాణా అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) వారి సహకారంతో నిర్వహించిన ఎంపికలలో జిల్లాలోనే అగ్రగామిగా నిలవడం పై టాస్క్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. తదనంతర కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థినులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు, డా. యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో 20 ఏళ్ల జైలు, 50 వేలు జరిమానా

**ఖమ్మం సూర్య లీగల్ న్యూస్**

బాలికపై లైంగిక దాడి కేసు (పోక్సో)లో మామిడి పాపారావు 30 సం,, 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.50 వేలు జరిమానా విధిస్తూ FTC-II ఖమ్మం, న్యాయమూర్తి కె. ఉమాదేవి శుక్రవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. సత్తుపల్లి మండలానికి చెందిన 7 ఏళ్ల బాలిక 2023 ఆగస్టు 13 న ఇంటి బయట అడుకుంటున్న చిన్నారిపై సత్తుపల్లిమండలం, కొత్తూరు గ్రామానికి చెందిన మామిడి పాపారావు బాధిత బాలికపై లైంగిక దాడికి పాల్పడటంతో అమె ఏడుస్తూ తీవ్ర భయాందోళనకు గురై ఇంటికి వచ్చి తల్లిదండ్రులకు జరిగిన విషయాన్నిచెప్పడంతో 2023 ఆగస్టు 13న స్థానిక సత్తుపల్లి పోలీస్ స్టేషన్ లో బాలికతల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. కేసు పూర్వాప రాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికను పరిశీలించిన న్యాయ మూర్తి నిందితులపై మోపిన నేరం రుజువు కావడంతో తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున అదనపు ప్రాసిక్యూటర్ మహ్మద్ FTC-II వాదించారు. విచారణ అధికారులు. అప్పటి ఏసీపీ రామానుజం, ప్రస్తుత ఏసీపీ రఘు, ఇన్స్పెక్టర్, భరోసా లీగల్ ఆఫీసర్ ఎం.ఉమా రాణి,కోర్టు కానిస్టేబుల్ M.రవి కుమార్ , కోర్టు లైజనింగ్ ఆఫీసర్, శ్రీకాంత్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

# భారీ వర్షానికి రోడ్డు పై కూలిన వృక్షం...!!

**వాహనదారులు ఇబ్బందులు**

**స్పందించని అధికారులు..!!**



**అశ్వారావుపేట రూరల్, సూర్య(మేజర్‌న్యూస్)** – రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి వినాయకపురం నుంచి నారాయణపురం గ్రామం వైపు వెళ్లే ప్రధాన రహదారిపై భారీ చెట్టు కుప్పకూలింది. దీంతో వాహనదారులు రాత్రిపూట సమయంలో తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. వాహనాల్లో ప్రయాణించే ప్రయాణికులు భయంతో వణికి పోతున్నారు. ఈ ప్రధాన రహదారి పై నిత్యం అధికంగా వాహనాలు తిరుగుతా ఉంటాయి. కూలిపైన వృక్షాన్ని అధికారులు స్పందించి తొలగించకపోతే ప్రమాదం జరిగే పరిస్థితి ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. రోడ్డు పై వృక్షం పడి రెండు రోజులు గడుస్తున్న సంబంధించిన అధికారులు స్పందించకపోవడం ఏమిటని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు.సంబంధిత శాఖ సిబ్బంది చెట్టును యంత్రం సహాయంతో తొలగించాలని వాహనదారులు అధికారులను కోరారు.

## ఎంఆర్ పిఎస్ సన్యాసి బస్తి బర్లీ ఫీట్ ఏరియా నూతన కమిటీ ఎన్నిక



**కొత్తగూడెం అర్బన్.సూర్య(మేజర్ న్యూస్)** – మున్సిపాలిటీ పరిధిలోని సన్యాసి బస్తీ బర్లిఫిట్ ఏరియాలో ఎంఆర్ పిఎస్ కమిటీ ఎన్నికలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపన అధ్యక్షులు గా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కొత్తగూడెం జిల్లా ఇన్చార్జి ములకలపల్లి రవి మాదిగఆధ్వర్యంలో కొత్తగూడెం టౌన్ ఇన్చార్జి దాసరి శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో దాసరి సారథి మాదిగ ఎంఎస్ఎఫ్ విద్యా ర్థి సంఘం జిల్లా ఇన్చార్జి సన్యాసి బస్తి బర్లీ ఫీట్ ఏరియా నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులు దాసరి రమేష్,ఉపాధ్యక్షులుగా పెద్దపూడి అవినాష్ , ప్రధాన కార్యదర్శి ముస్కుడి ప్రభు ,ప్రచార కార్యదర్శి ముస్కుడి మోసే ,కార్యదర్శి గాయపాక శివ ,అధికార ప్రతినిధి పెద్దపూడి దుర్గాప్రసాద్, ఆముదాల బాలకృష్ణ, గులాపురం వాసు లతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈనెల 7న పద్మశ్రీ మందకృష్ణ పుట్టినరోజు ఘనంగా జరుపుకోవాలని, ఎమ్మార్పీఎస్ ఆవిర్భవ దినోత్సవం పండుగల జరుపుకోవాలని కమిటీ పిలుపునిచ్చారు.

# సంజీవ రెడ్డిని సన్మానించిన ఐఎన్టియూసి ముఖ్య నేతల బృందం

**సింగరేణి కార్మికుల పలు అంశాలపై చర్చ**





**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)** – హైదరాబాద్ ఎల్బీ స్టేడియం లో నిర్వహించిన గ్రామస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఐఎన్ టియూసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఐఎన్టియూసి ముఖ్య నేతల బృందం హాజరయ్యారు. అనంతరం ఐఎన్టియూసి జాతీయ అధ్యక్షులు డా జి సంజీవ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం సింగరేణి కార్మికుల పలు అంశాలపై చర్చించారు. దీనిలో భాగంగా ఈనెల 9న జరిగే జాతీయ సమ్మె, కార్మికుల సొంత ఇంటి కల పై ప్రభుత్వంతో చర్చించడం గురించి వివరించారు. కార్మికుల పెర్క్స్ మీద ఐటీ మాఫీ, డిస్మిస్ కార్మికుల సమస్యలు, మారుపేర్ల మార్పు, కొత్త బొగ్గు గనుల ప్రారంభం, వంటి అంశాలు పై చర్చించారు. ఈ సమావేశంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహ రెడ్డి, ధర్మపురి, సమ్మయ్య, త్యాగరాజన్, జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ దాస్ , జనరల్ సెక్రటరీ అక్రమ్, రిజినల్ జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్, వైస్ ప్రెసిడెంట్లు భూమయ్య, రజాక్, పీతాంబరం, సీనియర్ నాయకులు శంకర్రావు, పొనుగంటి వెంకట స్వామి, చంద్ర శేఖర్,బాబు,జగన్నాథ చారి పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న 5క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**ప్రజా పంపిణీ బియ్యం అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు**

**ఎస్సై బాధావత్ రవి**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** – అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని జూలూరుపాడు ఎస్సై బాదావతి రవి శుక్రవారం తెల్లవారుజామున అత్యంత చాకచక్యంగా పట్టుకున్నారు.ఎస్సై రవి వివరాలను వెల్లడించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేయబడుతున్న రేషన్ బియ్యాన్ని సుజాతనగర్ మండలం చింతల తండా గ్రామానికి చెందిన మాలోత్ వినోద్ కుమార్ అనే వ్యక్తి జూలూరుపాడు మండల పరిసర ప్రాంత గ్రామాల ప్రజల వద్ద నుండి కొనుగోలు చేసి అక్రమంగా తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నామని పేర్కొన్నారు. వినోద్ కుమార్ తన బజాజ్ అప్పి ట్రాలీలో గుల్లరేవు గ్రామం నుండి సుజాతనగర్ వెళుతుండగా..మార్గమధ్యలో బేతాళపాడు గ్రామం వద్ద బియ్యం లోడుతో వెళ్తున్న ట్రాలీని తనిఖీ చేయగా అందులో సుమారు 5 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉండడాన్ని గుర్తించామని, అక్రమంగా రేషన్ బియ్యం రవాణా చేస్తున్న వినోద్ కుమార్ ని అదుపులోకి తీసుకొని,5 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని,బజాజ్ ట్రాలీని స్వాధీనపరచుకొని స్టేషన్ కు తరలించామని పేర్కొన్నారు. స్వాధీనపరచుకున్న రేషన్ బియ్యం విలువ సుమారు రూ 11 వేలు ఉంటుందని తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందుతున్న రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి అక్రమంగా రవాణా చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని ఎస్సై బాధావత్ రవి హెచ్చరించారు.

# వ్యాపార విస్తరణ చర్యల్లో సింగరేణి అగ్రభాగంలో నిలవాలి

**కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి పిలుపు**

**కీలక ఖనిజాలు, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉత్పత్తికి ఎన్.ఎఫ్.టి.డి.సి తో సింగరేణి ఒప్పందం**



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)** – సింగరేణిలో ఇప్పటివరకు బొగ్గు, థర్మల్, సోలార్ విద్యుత్ రంగాలలో రాణిస్తున్న సింగరేణి సంస్థ రాబోయే కాలంలో తన వ్యాపార విస్తరణ చర్యలను కీలక ఖనిజాలు, అరుదైన భూ మూలకాల (రేర్ ఎర్త్ ఎలిమెంట్స్) ఉత్పత్తి రంగంలోనూ చేపట్టి దేశంలో అగ్రగామిగా నిలవాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.హైదరాబాద్ లో కేంద్ర బొగ్గు గనుల శాఖకు చెందిన ప్రముఖ పరిశోధన విస్తరణ సంస్థ నాన్ ఫెర్రస్ మెటీరియల్స్ టెక్నాలజీ డెవలప్ మెంట్ సెంటర్ (ఎన్.ఎఫ్.టి.డి.సి) తో కీలక ఖనిజాలు, అరుదైన భూ మూలకాల పరిశోధన, ఉత్పత్తిపై సింగరేణి కాలరీస్ కంపెనీతో ప్రాథమిక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. మారుతున్న దేశ అవసరాల రీత్యా కీలక ఖనిజ రంగంలోకి ప్రభుత్వ రంగ సంస్థలు ప్రవేశించాల్సిన అవసరం ఉందని, కీలక ఖనిజాల ఉత్పత్తిలో దేశం స్వయం సమృద్ధి సాధించేందుకు సహకరించాలన్నారు. సింగరేణి సంస్థ లో గల కొన్ని ఓపెన్ కాస్ట్ గనులలోను, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి వెలువడుతున్న ఫ్లై యాష్, బాటమ్ యాష్ లోనూ, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గల కొన్ని గుట్టల్లో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉన్నట్లు కనుగొనడం జరిగిందని, దీనిపై మరింత విస్తృత పరిశీలన జరిపి ఈ మూలకాలను వెలికి తీసే ప్రక్రియ కోసం ఈ ఒప్పందం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సీఎండీ ఎన్. బలరామ్ మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సూచన మేరకు ఇప్పటికే కీలక ఖనిజ రంగంలోకి సింగరేణి సంస్థ ప్రవేశించడానికి నిర్ణయించిందని, కన్సల్టెన్సీ ఏజెన్సీలను కూడా నియమించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర గనుల శాఖ జాయింట్ సెక్రెటరీ వివేక్ కుమార్ బాజ్ పేయి మాట్లాడుతూ ఖనిజ్ విదేశ్ ఇండియా లిమిటెడ్ ద్వారా సింగరేణి విదేశీ విస్తరణకు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్లు వెంకటేశ్వర్లు (పి,పి), గౌతమ్ పొట్రు (పర్సనల్), ఈడీ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం. సుభాని, ఎన్.ఎఫ్.టి.డి.సి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఈనెల 9న జరగనున్న సార్వత్రిక సమ్మె జయప్రదానికై జేఏసీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం

**హక్కులను కాపాడుకోవడానికి అందరూ ఒకటి కావాలి**

**కార్మిక సంఘాల జేఏసీ నాయకులు పిలుపు.**



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)** – ఈ నెల 9వ తేదీన దేశవ్యాప్తంగా జరగనున్న ఒక్కరోజు సార్వత్రిక సమ్మెలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ కొత్తగూడెం కార్పొరేట్ లో సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. శుక్రవారం రైటర్ బస్తి సివిల్ కార్యాలయం వద్ద జరిగిన కాంట్రాక్ట్ కార్మికుల గేట్ మీటింగ్ లో జేఏసీ నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అత్యంత వేగంగా పెట్టుబడుదారులకు అనుకూలంగా కార్మిక చట్టాలను మారుస్తుందని, దీనివల్ల కార్మిక శ్రమను దోపిడీ చేయడం ద్వారా పెట్టుబడుదారుల సంపద మరింత పెరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పోరాడి సాధించిన కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువస్తుందని నాయకులు విమర్శించారు. 8 గంటల పని విధానం కాపాడుకోవడానికి, వేతనాల పెంపదలకు బేరసారాలు ఆడే హక్కులను నిలబెట్టుకోవడానికి, సంఘం పెట్టుకొని ఐకమత్యంగా పోరాడే హక్కును పటిష్టపరుచుకోవడానికి జరిగే సమ్మె లో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. దేశానికి స్వాతంత్రానికి ముందే పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నేడు పెట్టుబడిదారులకు అనుకూలంగా మారుస్తుంటే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. కార్మిక వర్గం శ్రమించడం వరకే పరిమితం కాకుండా దోపిడీ చేసి పాలకవర్గాలను ఎదిరించే వర్గం అని అన్నారు.ఈ నెల 9వ తేదీన జరగనున్న సమ్మెలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులతో పాటు సంఘటిత, అసంఘటిత కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ క్రిస్టఫర్, ఐఎన్టియుసి నాయకులు సైమన్, సిఐటియు నాయకులు భూక్య రమేష్, టియుసిఐ నాయకులు పి సతీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వరద విపత్తుల నిర్వహణకు పూర్తిస్థాయిలో సన్నద్ధం....

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-విపత్తుల నష్టాల తగ్గింపుకు మనమంతా కృషి చేయాలి**
**-వరద ఉధృతిని సమర్థవంతంగా అంచనా వేయాలి**
**-భారీ వర్షాలు కురిసే సమయంలో రైతులు పొలాల వైపు వెళ్లకుండా చూడాలి**
**-నీటి వనరుల్లో నీటి నిల్వలను నిరంతరం పర్యవేక్షించాలి**
**-ఎన్.డి.ఎం.ఏ. అధికారులతో కలిసి జిల్లా విపత్తుల నిర్వహణ అథారిటీ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

వరద విపత్తుల నిర్వహణకు పూర్తి స్థాయి లో సన్నద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఎన్.డి.ఎం.ఏ. జాయింట్ అడ్వైజర్ నావల్ ప్రకాష్, అడ్మినిస్ట్రేషన్ అండర్ సెక్రటరీ అభిషేక్ బిశ్వాస్, డి.ఎం. కన్సల్టెంట్ డాక్టర్ వజీం ఇక్బాల్, తెలంగాణ రాష్ట్ర డిస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ కన్సల్టెంట్ గౌతం కృష్ణ తేజ, బి. అనుపమ, టి.జె. సంద్ర, సంబంధిత అధికారులతో కలిసి శుక్రవారం జిల్లా విపత్తుల నిర్వహణ అథారిటీ సమావేశం నిర్వహించారు.గత సంవత్సరం వచ్చిన భారీ వరదలు, విపత్తుల నిర్వహణ కోసం జిల్లాలో చేసిన ఏర్పాట్లు, ప్రణాళిక తదితర అంశాలను కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. విపత్తుల సమయంలో రెవెన్యూ, నీటి పారుదల, మున్సిపల్, పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్య, పశు సంవర్ధక శాఖలు వారి పరిధిలో చేపట్టిన పనుల గురించి వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గత ఏడాది 24 గంటల వ్యవధిలో ఖమ్మం నగర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వరదలు వచ్చాయని, మున్నేరు నదీ పరివాహక ప్రాంతాలు ముంపుకు గురయ్యాయని, తిరుమలాయపాలెం మండలంలో రాకాసితండా, అజ్మీరా తండలో 150 మందిని ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాలు సంరక్షించాల్సి వచ్చిందని అన్నారు.గత ఏడాది వరదలలో ఆరుగురు చని పోయారని కలెక్టర్ తెలిపారు. ఆస్తి నష్టం జరిగిందని, ప్రభుత్వం ఇంటికి 10 వేల రూపాయల చొప్పున సహాయం అందించిందని, భారీ ఎత్తున పశు సంపద కూడా నష్టం జరిగిందని అన్నారు. దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తు పనులు చేపట్టామని అన్నారు. ప్రస్తుత సంవత్సరం వరద విపత్తు నిర్వహణకు మరింత పకడ్బందీగా సన్నద్ధం అయ్యామని, నీటి వనరుల, వర్షాభావ పరిస్థితులను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తున్నామని, వరద ఉధృతి అంచనాలను సమర్థవంతంగా తెలుసుకుంటూ, విపత్కర పరిస్థితుల్లో ముంపు, లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వేగవంతంగా తరలించేందుకు రెవెన్యూ, పోలీస్, ఇతర శాఖల అధికారులు, ఆపద మిత్ర వాలంటీర్లను సన్నద్ధం చేశామని అన్నారు.విపత్తు సమయంలో రెస్క్యూ ఆపరేషన్ ఆస్కారం లేకుండా ముందుగానే ప్రజలను తరలించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు. వరదల ఉధృతి ఆధారంగా ప్రమాద హెచ్చరికలు జారీ చేస్తూ, ఏ స్థాయిలో నీరు వస్తే ఏ ప్రాంతాల ప్రజలను తరలించాలో ఎస్.ఓ.పి. తయారు చేసుకున్నామని తెలిపారు. ప్రజల నివాస సమీపంలోనే సురక్షిత ప్రాంతాలను రెస్క్యూ కేంద్రాలుగా ఏర్పాటు చేస్తున్నామని, రిలీఫ్ సెంటర్ లలో ప్రజలకు అవసరమైన అన్ని వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఖమ్మం అర్బన్, రూరల్ ప్రాంతాలలో వరద ప్రభావిత ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రజలకు విపత్తు నిర్వహణ పట్ల అవగాహన కల్పించామని అన్నారు. వరద విపత్తు సమయంలో సహాయం కోసం ప్రజలు నేరుగా సంప్రదించేందుకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశామని అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 300 పైగా ఆపద మిత్రలకు, స్థానిక కార్పోరేటర్ లు, ప్రజా ప్రతినిధులకు డిజాస్టర్ మేనేజ్మెంట్ పై అవగాహన కల్పించామని అన్నారు. వరద రాకముందే యుద్ధ ప్రాతిపదికన లోతట్టు ప్రాంతాల ప్రజల తరలింపుకు చర్యలు చేపట్టామని, వరద ప్రభావిత ప్రాంతాలలో ఆపద మిత్రలను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. జిల్లాలో నీటి వనరుల్లో 75 శాతం మాత్రమే నిండి ఉండేలా చూస్తున్నామని, ఎక్కడా చెరువు కట్టలు కొట్టుకొని పోకుండా చూస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాలోని వాతావరణ పరిస్థితులను అంచనా వేయడంతో పాటు వరంగల్, మహబూబాబాద్ జిల్లాలో వరద పరిస్థితులు, నీటి వనరుల నీటి నిల్వలు, మున్నేరు నది ప్రవాహం నిరంతరం మానిటరింగ్ చేయడం చాలా ముఖ్యమని అన్నారు. వరదల సమయంలో ప్రజలు సెల్ఫీ కోసం బయటకు రాకుండా అవగాహన కల్పిస్తున్నామని, విపత్తుల సంఘంలో సాధారణంగా కనిపించే పరిస్థితులు అన్ని నిమిషాల కాలంలో భయంకరంగా తయారు అవుతాయని అన్నారు. వరదల తర్వాత సాధారణ పరిస్థితులను వేగవంతంగా పునరుద్ధరించేందుకు ఏర్పాట్లు చేసుకున్నామని తెలిపారు. ఆకేరు, మున్నేరు నదులలో వాటర్ గేజ్ లను ఏర్పాటు చేసి నిరంతరం మానిటరింగ్ చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎన్.డి.ఎం.ఏ. జాయింట్ అడ్వైజర్ నావల్ ప్రకాష్ మాట్లాడుతూ నీటి వనరులు, చెరువులు, చెక్ డ్యాంల వద్ద అవసరమైన చోట పూడికతీత పనులు చేపట్టాలని అన్నారు. పిడుగులు పడినప్పుడు రైతులు చెట్ల కింద ఉండి మరణించకుండా వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా అవగాహన కల్పించాలని అన్నారు.వరదల సమయంలో పాఠ్య పుస్తకాలు కోల్పోయిన పిల్లలకు తప్పనిసరిగా మళ్ళీ నోట్ బుక్స్, పాఠ్య పుస్తకాలు అందించాలని అన్నారు. వరద బాధితులకు విద్యా సర్టిఫికెట్లతో పాటు రేషన్ కార్డ్, గ్యాస్ కార్డు వంటి ముఖ్యమైన డాక్యుమెంట్లు కూడా అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. విపత్తుల నష్టాల తగ్గింపునకు మనమంతా కృషి చేయాలని అన్నారు. నాలాలు, నదీ ప్రవాహాల మార్గంలో ఏవైనా అక్రమ నిర్మాణాలు ఉన్నాయా, నీటి ప్రవాహానికి ఆటంకం కలిగిస్తున్నాయ అని చెక్ చేసుకోవాలని అన్నారు. విపత్తుల వల్ల ఆర్థికంగా ఎంత నష్టం అవుతుందో అంచనా వేసేందుకు వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.విపత్తుల గురించి ప్రజలకు ముందుగానే









సమాచారం అందేలా చూడాలని అన్నారు. జూన్ 16న కేంద్ర హోం శాఖ మంత్రివర్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా స్థాయిలో విపత్తుల నిర్వహణ ప్రణాళిక తయారు చేసుకోవాలని సూచించారని అన్నారు. జిల్లాలో అన్ని రకాల ప్రమాదాలకు ఒకే వేదిక నుంచి సమాచారం అందించేలా చూడాలని అన్నారు. ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ నగరంలో మురికి కాల్వల, నాలాలను పూర్తి స్థాయిలో పూడిక తీత తీశామని అన్నారు. ప్రకాష్ నగర్ చెక్ డాం ఎత్తు తగ్గింపుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ వరదల సమయంలో అంటువ్యాధులు ప్రభలకుండా పటిష్ట చర్యలు చేపట్టేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించుకున్నామని అన్నారు. వర్షాభావ పరిస్థితులను ఎప్పటి కప్పుడు అధ్యయనం చేస్తూ రైతులను సన్నద్ధం చేస్తున్నామని అన్నారు. గత ఏడాది వరదల్లో దెబ్బతిన్న 66 విద్యా సంస్థలను పూర్తి స్థాయిలో పునరుద్ధరించామని అన్నారు. చెరువు దగ్గర ఉన్న మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను తరలించడం జరుగుతుందని అన్నారు. పిల్లలకు మళ్ళీ పుస్తకాలు, ఏక రూప దుస్తులను పంపిణీ చేశామని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసి కోల్పోయిన సర్టిఫికెట్లను అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డిజాస్టర్ సర్వైవర్ గైడ్ ను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, సిపిఓ ఏ. శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి. పుల్లయ్య, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, ఇరిగేషన్ ఎస్.ఈ. ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లాలోని తహశీల్దార్లు, ఎంపిడివో లు, ఆపద మిత్రలు, తదితరులు పాల్గొన్నారు.

# రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ విడుదల విడుదల చేయాలి

**-ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించినా పిడిఎస్యు**

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ విడుదల చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం %ూణూఖ% ఇచ్చిన 72 గంటల కాలేజీల 3వ రోజున బంద్ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా విజయవంతమైంది. విద్యార్థులు, విద్యా సంస్థలు సంపూర్ణంగా బంద్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి బట్టి క్యాంపు కార్యాలన్నీ ముట్టడించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యుఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి కాలయాపన చేయకుండా విద్యార్థులకు వెంటనే రియంబర్స్మెంట్స్ స్కాలర్షిప్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంత్రి బట్టి విక్రమార్క గారు త్వరలోనే రియంబర్స్మెంట్ ఇస్తామని ఇస్తామని ప్రకటనలకే పరిమితం కాకుండా నిధులను విడుదల చేయాలన్నారు.ఇప్పటికైనా కళ్ళు తెరిచి విద్యార్థులు ఆకలి కేకలు, ఆర్తనాదాలు వినాలని హితవు పలికారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ తక్షణమే విడుదల చేయాలని లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఆందోళన చేస్తున్న విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం తగదన్నారు. అరెస్టులతో విద్యార్థి ఉద్యమాన్ని అణిచి వేస్తామనుకుంటే గత పాలకులకు




పట్టిన గతే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కూడా పడుతుందన్నారు. జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉండి కూడా విద్యార్థులకు చేసింది శూన్యమన్నారు. రియంబర్స్మెంట్ విడుదల కాక బడ్జెట్ కాలేజీ లన్ని మూసువేతకు గురవుతున్నాయని వాటి స్థానాల్లో కార్పొరేట్ డిగ్రీ కాలేజీలు వస్తున్నాయన్నారు. వీటిల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని అన్నారు. వీటి ద్వారా డిగ్రీ విద్య పేద విద్యార్థులకు అందకుండా పోయే ప్రమాదం ఉందన్నారు. ర్యాంకుతో సంబంధం లేకుండా ఇంజనీరింగ్ డిగ్రీ వివిధ ప్రొఫెషనల్ విద్యా చదువుకునే పేద బడుగు బలహీన వర్గాల





విద్యార్థులకు పూర్తి రియంబర్స్మెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విద్యా సంవత్సరానికి కాలేజ్ అకౌంట్లో రియంబర్స్మెంట్ వేస్తామని ముందే డబ్బులు కట్టించుకుంటున్నారని దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్రకు రేవంత్ రెడ్డి సర్కార్ పాల్పడుతుందన్నారు. వెంటనే రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులను, మంత్రులను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ నాయకులు అజయ్ మణికంఠ విజయ్ అభి పందితులు పాల్గొన్నారు..

# తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో తెలంగాణ సాధించుకున్నాము

**-దొడ్డి కొమరయ్య వర్ధంతి కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు మల్లి బాబు యాదవ్ చిత్తారు సింహాద్రి యాదవ్**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**





తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, భూస్వామ్య జమీందారు, పెత్తందారు వర్గాల నుండి నాటి నైజాం రజాకారుల అరాచక పాలన నుండి బడుగు బలహీన వర్గాల వారికి వెట్టి చాకిరి నిర్మూలన విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరజీవి దొడ్డి కొమరయ్య అని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మాజీ జడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పేర్కొన్నారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో, మరియు ఖమ్మంజిల్లా అఖిల భారత యాదవ మహాసభ కార్యాలయం లో జరిగిన దొడ్డి కొమరయ్య 80 వ వర్ధంతి కార్యక్రమం లో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఈనాటి తెలంగాణ ను ఎందరో మహానుభావులు తమ మానప్రాణాలని త్యాగం చేయడం వల్లనే మనకు వచ్చిందని, దానిలో ప్రధానంగా కురుమ యాదవుల ముద్దుబిడ్డ దొడ్డి కొమరయ్య చూపిన పోరాట స్ఫూర్తి వలన తొలి మలిదశ ఉద్యమాలు జరిగాయని తెలిపారు. నాటి నైజాం రజాకర్ల తొత్తు విసునూరు దేశముఖ్ రామచంద్రారెడ్డి దౌర్జన్యాలకు అరాచకాలకు వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో గుతప్ప సంఘానికి నాయకత్వం వహించిన దొడ్డి కొమరయ్య గూండాల తుపాకీ తూటాలకు ఎదురు వెళ్లి తెలంగాణ తొలి కేకగా అమరవీరుడుగా తెలంగాణ చరిత్రలో శాశ్వతంగా దొడ్డి కొమరయ్య నిలిచిపోయారని,అన్నారు.

చిత్తారుసి ంహద్రి యాదవ్ మాట్లాడుతు దొడ్డి కొమరయ్య త్యాగానికి గుర్తుగా, వారికి గౌరవంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతి తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని ప్రతిష్టించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కార్యదర్శి కనకబండి విజయలక్ష్మి, మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, బండారు ప్రభాకర్ వాకదాని కోటేశ్వరరావు, చింతల పెద్ద వెంకయ్య, భుక్యా నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాదు, శీలం పుల్లయ్య, అల్లిక బక్కయ్య అరవ గంగయ్య, మేకల మల్లికార్జునరావు, బి ఎన్ దేవరాజు, మేడిదల మల్లేష్ కొడకాల ప్రవీణ్ యాదవ్, వీరెల్లి శ్రీనివాస్, ఉమా లక్ష్మీ లక్ష్మణ్, మేకల సాయి, భూక్య హరిదాస్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికుల పక్షాన నిరంతరం పోరాడుతాం.....

**-జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడిగా గోగుల ఆదినారాయణ, సహాయ కార్యదర్శిగా ,-సింగారపు సత్యనారాయణ.....**

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**



తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం (బికేయంయు) ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులుగా గోగుల ఆదినారాయణ జిల్లా సహాయ కార్యదర్శిగా సింగారపు సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కార్మికుల పక్షాన నిరంతర పోరాటాలు చేస్తామని గోగుల ఆదినారాయణ సింగారపు సత్యనారాయణ అన్నారు.శుక్రవారం నిర్వహించిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలో వారు మాట్లాడారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికుల కర్షకుల పక్షాన నిరంతర పోరాటాలు చేస్తామని అన్నారు. వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారానికి భవిష్యత్‌లో సంఘం ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువస్తావ న్నారు.రాష్ట్రంలో 80 లక్షల నుంచి కోటి మంది వరకు వ్యవసాయ పనిచేసే కార్మికులకు సొంత ఇళ్లు లేక కొట్టుమిట్టాడుతున్నారని తెలిపారు. ఎక్కువగా కష్టపడి పనిచేసే వ్యవసాయ కూలీలు, కార్మికుల విషయంలో ప్రభుత్వాలు మొదటి నుంచి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. కూలీలకు కూలి రేటు, రైతులకు మద్దత ధర అందక తీవ్రంగా నష్టపోతున్నారని సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటం కొనసాగిస్తామని వారు అన్నారు.

# ధరల పెరుగుదల సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గం రాష్ట్ర అధ్యక్షు టీవీలు కాంతయ్య ..

**-ఉపాధి హామీ పథకం పనులకు తూట్లు పొడుస్తున్నా బిజెపి పార్టీ.**

**కొణిజర్ల సూర్య మేజర్ న్యూస్)**



కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా వచ్చిన జాతీ ఉపాధి హామీ పథకాన్ని బిజెపి కేంద్రప్రభుత్వం తూట్లు పొడుస్తోంది వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొలికొండ కాంతయ్య ఆరోపించారు.26 వామహ సభను సిద్ధి వెంకటేశ్వర్లు వెంపటి సూర్యనారాయణ నగర్ లో పగిడిపల్లి ఏసు అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేసిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా 26వ మహాసభ ఘనంగా నిర్వహించారు.ఈ మహా సభకు ముఖ్య అతిథులుగా హాజరైన కాంతయ్య మాట్లాడుతూ వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని దీంతో వ్యవసాయ కార్మికుల పరిస్థితి దీనంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ పరం చేసేందుకు బిజెపి ప్రయత్నం చేస్తుందని తద్వారా వ్యవసాయ రంగమును నుండి గ్రామీణ వ్యవసాయ కార్మికులు ఇబ్బంధులు ఏర్పడుతుందన్నారు. వ్యవసాయ కార్మికులు ప్రత్యామ్నాయ రంగాలపై జీవన ఉపాధి కోసం వెళుతున్నారని కాంతి తెలిపారు ధరలు పెరుగుదల పేద మధ్యతరగతి ప్రజలపై తీవ్ర ఇబ్బందులుగా మారిందని ధరల పెరుగుదల పాలకుల వైఫల్యమైనని కాంతి ఆరోపించారు.ప్రధాన మంత్రి మోడీ ఆర్థిక అంతరంగాలు పెరిగి సంపద కొంతమంది చేతుల్లోకి కేంద్రీకృతం అవుతుందని దీనితో పేదలు మరింత పేదలుగా మారుతున్నారని విద్యా వైద్యం సంక్షేమం ఆశించిన స్థాయిలో పేదలకు దరిచేరటలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన హామీలు అమల్లో తీవ్ర జాప్యం జరుగుతుందని ఇందిరమ్మ భరోసా పథకం వ్యవసాయ కార్మికులకు అమలు చేయాలని తక్షణమే పేదల అకౌంట్లో 12 వేల రూపాయలు చొప్పున జమ చేయాలని వారు డిమాండ్ చేశారు.వ్యవసాయ కార్మిక లకు అన్ని సంక్షేమ పథకాలు వర్తింపజేయడంతో పాటు జాతీయ ఉపాధి హామీ పథకం పని దినాలు పెంచి రోజుకు ఆరు వందల రూపాయలు గిట్టుబాటు అయ్యే విధంగా సవరించాలని ప్రాంతీయ డిమాండ్ చేశారు.దేశంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు వెనుక కమ్యూనిస్టు పార్టీ పోరాటాలు త్యాగాలు ఉన్నాయని పోరాటాలు లేకుండా సమస్యలు పరిష్కారం కావని పోరాటాలకు సమయుత్తం కావాలని కాంతయ్య పిలుపునిచ్చారు. మహాసభల ప్రారంభం సూచకగా ముందుగా వ్యవసాయ కార్మిక సంఘం పతాకాన్ని కాంతయ్య ఆవిష్కరించారు. ఈమహాసభ లో జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి దండి సురేష్ వ్యవసాయ కారం సంగం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పగిడిపల్లి ఏసు తాటి వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్రబాబు జిల్లా రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు దొండపాటి రమేష్ కొండపర్తి గోవిందరావు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి దండు ఆదినారాయణ సిద్దినేని కరుణ కుమార్ ఏపూర్ లతా దేవి మందడపు రాణి వాటి నిర్మల స్వర్ణ రమేష్ తొటపల్లి సీతారాములు పిట్ట రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## చదువు తో పాటు సామాజిక ఆలోచన అలవర్చు కోవాలి...అబ్రహం

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



మనం ఎంత చదివామన్నది ముఖ్యం కాదు సమాజం పట్ల అవగాహన కలిగి సామాజిక సేవా కార్యక్రమాల చేయటం ద్వారా మానసిక ఉల్లాస శక్తి పెరుగుతుందని మండల విద్యాధికారి అబ్రహం అన్నారు.మండలంలోని అమ్మపాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చిలుకూరి నాగేంద్రమ్మ వీర స్వామి దంపతలకుమారుడు అచ్యుత్ ఉన్నత విద్య అభ్యసిస్తున్నారు. ఈనేప ధ్యంలోని అచ్యుత్ సేవా కార్యక్రమాలు చేయాలని ఆలోచనతో అమ్మపాలెం, చిన్నగోపతి పీ ఎస్ పాఠశాలలో చదువుతున్న 75 మంది విద్యార్థిని,విద్యార్థులకు బూట్లు, సాక్సులు,టై, బెల్ట్ లను అందించే ఒదుకు ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి అబ్రహం హాజరై ఆయన చేతుల మీదగా విద్యార్థులకు అందించారు.ఈ సందర్భంగా అబ్రహం మాట్లాడుతూ..పిల్లలు ఎదిగే కొద్ది వారి ఆలోచన కూడా ఉన్నతమైనది గా వుండాలని ఏమి సంపాదించమన్నది ముఖ్య కాదని పది మందికి సహకారం అందిస్తే ఎంతో సంతోషంగా ఆనందం ఉంటామన్నారు.మంచి ఆలోచన వున్న చిలుకూరు అచ్యుతరావు ఉన్నతమైన స్థాయికి వెళ్ళాలని తన జీవితం పది మందికి ఆదర్శంగా వుండాలని ఆశిస్తు అచ్యుత్ నీ అభినందించారు.తన తండ్రి చిలుకూరి వీరస్వామి చిన్నగోపతి ప్రైమరీ స్కూల్ లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు.ఈకార్యక్రమం లో ఉపాధ్యాయులు పురుషోత్తమ రెడ్డి,భాస్య,సతీష్,నాగేశ్వరావు,సురేష్, సుభాని, సీఆర్ పీ లక్ష్మయ్య పాల్గొన్నారు.

## బాలికల కళాశాలలో పర్యటించిన కొండా గోపి....

**కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలి...**

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**



మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామం లో ఉన్న కస్తూర్బాయ్ బాలికల ఉన్నత కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని చింతకాని మండల అధ్యక్షులు కొండా గోపి పరిశీలించారు.తోటి బిజెపి నాయకులతో కలిసి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం భోజనం ఎలా పెడుతున్నారు, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారని లేదా మరుగుదొడ్లు నీళ్ల సదుపాయం సారిగా ఉందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనానికి తయారు చేసే వారికి పలు సూచనలతో పాటుగా వారి వేతనాలు సకాలంలో అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. తర్వాత కళాశాల ప్రధాన ఉపాధ్యా యులతో మాట్లాడి సమస్యల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్ర మంలో బిజెపి ప్రధాన కార్యదర్శి గోదా మంగయ్య నాయకులు కోరి ఎల్లి శ్రీను, అనగాని రామారావు, కుందం అనంతరెడ్డి,యువ మోర్చా మండల అధ్యక్షులు సత్తెనపల్లి గోపి, పులి ప్రవీణ్, కొండా వెంకన్

## బిజెపి రథసారధి రామచందర్ రావు నీ కలిసిన కట్రావత్ మోహన్

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**



తెలంగాణ రాష్ట్ర బిజెపి రథసారథి నూతనంగా అధ్యక్షబాధ్యతలు చేపట్టిన ఎన్ రామచందర్ రావుని ఎస్టి మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఖమ్మం జిల్లా ఇన్చార్జి కట్రావత్ మోహన్ రాష్ట్రాధ్యక్షులను మర్యాదపూ ర్వకంగా కలిసి అభినందించారు.హైదరాబాద్ లోని బిజెపి పార్టీ కార్యాలయ లోబిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన శుభసందర్భంగా రామచందర్ రావు అభినందనలు ఎల్లువెత్తుతున్నాయి.ఈ నేపథ్యంలో శుక్రవారం తన నివాసం వద్దకు చేరుకున్న కట్రావత్ మోహన్ పుష్ప గుచ్చం అందించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా తన స్ఫూర్తితో ఆదర్శంగా తీసుకుని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు మోహన్ ను కోరారు.పార్టీ అభివృద్ధి కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ పదవులనేవి తనంతటకు తానే వస్తాయని యూత్ ముందుండాలని కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ నాయకత్వంలో అభివృద్ధి అవుతుందని పథకాలను గ్రామాలలో ప్రచారం చేయాలని ఆయన అన్నారు.అనంతరం కట్రావత్ మోహన్ ను అభినందించారు.

## సానబోయిన శ్రీనివాస్ గౌడ్ మృతి - మాజీ ఎంపీ నామ సంతాపం





ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :
తెలుగుదేశం పార్టీ రూరల్ మండల కన్వీనర్ సానబోయిన శ్రీనివాస్ గౌడ్ అకాల మరణం పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు విచారం వ్యక్తం చేశారు. ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేటకు చెందిన శ్రీనివాస్ గౌడ్ గురువారం రాత్రి రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిన వెంటనే నామ వారి కుటుంబ సభ్యులను ఫోన్ ద్వారా పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబానికి ఈ విషాద సమయంలో ధైర్యం కలగాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ శ్రీనివాస్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని నామ ప్రార్థించారు. పలువురు నివాళి బిఆర్ఎస్ ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, కూసుమంచి మండల నాయకులు మాల్లీడి వెంకన్న, నామ క్యాంప్ కార్యాలయ ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ, బిఆర్ఎస్ నాయకులు వాకదాని కోటేశ్వరరావు, సంజీవ రెడ్డి, నామ వ్యక్తిగత కార్యదర్శి జి నాగరాజు, స్థానిక నాయకులు నారపాటి రమేష్, అట్లూరి వీరబాబు, వెంపటి ఉపేందర్, గనపారపు శ్రీను, గోనె నాగిరెడ్డి, పల్లెబోయిన వెంకటేశ్వర్లు, దాట్ల ప్రసాద్, మామిళ్ళ సాంబి రెడ్డి తదితరులు ఖమ్మం రూరల్ మండలం, నాయుడుపేట గ్రామం వెళ్లి సానబోయిన శ్రీనివాస్ పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అంతిమ యాత్రలో పెద్ద ఎత్తున శ్రీనివాస్ బంధువులు, శ్రేయోభిలాషులు పాల్గొని కడసారి వీడ్కోలు పలికారు.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**-మండల ప్రాథమిక వైద్యాధికారి డా. ఇందు ప్రియాంక**



వేంసూరు సూర్య మేజర్ న్యూస్
ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల ప్రాథమిక వైద్యాధికారి డా. ఇందు ప్రియాంక ఆధ్వర్యంలో శుక్రవారం కందుకూరు గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు అన్నారు ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో చాలామంది బిజీ అయిపోయారని, ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపడం లేదన్నారు. తక్కువ వయసులో బీపీ, షుగర్, థైరాయిడ్, గుండె, కాలేయం తదితర సంబంధించిన వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. నిత్యం వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యంగా జీవంచవచ్చునన్నారు. సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చెడు అలవాట్లను మానివేయాలని, పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలని సూచించారు.వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ తమ ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, తాగునీరు కలుషితం కాకుండా చూసుకోవాలని, ప్రజలందరూ అప్రమత్తంగా లేకుంటే వివిధ రకాల వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఉందని అన్నారు. ఇంటి ఆవరణలోని తొట్లలో, టైర్లలో కూలర్లలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని సూచించారు.

## గొప్ప ఆర్థికవేత్త..రాజకీయ నిపుణులు కొణిజేటి రోశయ్య...

**- వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ భూమాత కృష్ణమూర్తి..**
**-ఘనంగా మాజీ ముఖ్యమంత్రి 92 వ జయంతి వేడుక..**
**-కొత్తూరు మనోజ్ జ్ఞాపకార్థం పేద కుటుంబాలకు ఆర్థిక చేయూత..**



వైరా సూర్య మేజర్ న్యూస్::
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కొణిజేటి రోశయ్య గొప్ప ఆర్థికవేత్త అని రాజకీయ నిపుణులని వైరా వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ భూమాత పెరుమాళ్ళ కృష్ణమూర్తి కొనియాడారు. స్థానిక వాసవి కళ్యాణ మండపంలో ఆర్యవైశ్య మండల సంఘం అధ్యక్షుడు మిట్టపల్లి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో రోశయ్య 92వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు...వారు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు వైరా వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు డాక్టర్ పెరుమాళ్ళ భూమాత కృష్ణమూర్తి పాల్గొని మాట్లాడుతూ రోశయ్య బడ్జెట్ ప్రవేశపెట్టినట్లుగా ఏ ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టలేదని, అసెంబ్లీ సమావేశాల్లో బడ్జెట్ కు సంబంధించి ఒక్క రూపాయి లెక్క తప్పకుండా ఏ రంగానికి ఎంత చొప్పున బడ్జెట్లు కేటాయించాం అనే విషయాలపై సంక్షిప్తంగా చెప్పగలిగిన ఏకైక గొప్ప ఆర్థికవేత్త రోశయ్యని కొనియాడారు ..ఈ కార్యక్రమం అనంతరం...కొత్తూరి వెంకటరమణ కుమారుడు కొత్తూరు మనోజ్ జ్ఞాపకార్థం నిరుపేద ముగ్గురు కుటుంబాలకి చెందిన మహిళలకు కుట్టు మిషను మరియు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రథమ ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు, మిట్టపల్లి సత్యంబాబు, మిట్టపల్లి వెంకటరమణ, మిట్టపల్లి నాగేశ్వరరావు, నూకల ప్రసాద రావు, కొమిరిశెట్టి శ్రీధర్, నాళ్ల గంగాధర్, వెంకట సుబ్బారావు, కొత్తూరు వెంకటరమణ, దొడ్డ సుధాకర్, గజ్జల కృష్ణమూర్తి, నంబూరి వెంకటేశ్వర్లు వజనేపల్లి చక్రధరరావు , కాటేపల్లి ఉపేందర్, రాయల జగదీష్, గ్రంధి విశ్వేశ్వరరావు, పెనుగొండ రామారావు, రంగా సింహాద్రి, అనుమోలు భాస్కరరావు, పట్టణ అధ్యక్షుడు ధారా వెంకటకృష్ణ, కొల్లా వెంకట రాంబాబు,యంగ్రపూడి శివశంకర్, కొప్పురావూరి శబరినాథ్ వజనేపల్లి రవి , మిట్టపల్లి నాగేంద్రబాబు, సముద్రాల మురళీకృష్ణ,మిట్టపల్లి విజయ్ కుమార్ తెల్లాకుల సందీప్, వేముల కిషోర్, కటకం శివకృష్ణ, గజ్జల భాస్కర్, మిట్టపల్లి భాస్కర్, బండారు భాస్కరరావు, కాజా కృష్ణమూర్తి, జల్లా అవినాష్, గోండేలా శరణ్, దోకుపర్తి మోహన్ కృష్ణ, అనుమోలు రాజేష్, గ్రంధి లక్ష్మీ నరసయ్య భువనగిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి...

**- తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామంలో నూతన ఎమ్మార్పీఎస్ జెండా గద్దె నిర్మాణం**



తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-
తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామంలో మహా జననేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జులై 7న ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా, ఎర్రగడ్డ గ్రామంలో తిరుమలాయపాలెం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గోవింద సురేష్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండా విద్యను నిర్మించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మార్పీఎస్ పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి పగిడి కత్తుల ఈదయ మాదిగ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో జెండా దిమ్మెలు నిర్మాణం చెయ్యాలని తెలియజేశారు, మాదిగల దైవం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తన జీవితాన్ని మాదిగ సమాజం కోసం అంకితం చేసాడని, ప్రతి సంక్షేమ పథకం లో మందకృష్ణ మాదిగ పోరాటం ఉందని తెలిపారు.మాదిగ జాతి కోసం పోరాడుతూనే సమాజంలో సబ్బండ వర్గాల శ్రేయస్సు కోసం పాటు పడిన వ్యక్తికి పద్మశ్రీ రావడం ఎంతో సంతోషాదయకమని, ఎస్సీ వర్గీకరణ ద్వారా మాదిగ,మాదిగ ఉప కులాలకు సామాజిక న్యాయం జరుగుతుందని తెలిపారు. ఎమ్మార్పీఎస్ కేవలం మాదిల కోసమే కాకుండా సమాజంలో అన్ని వర్గాల సమస్యల పరిష్కరణ కోసం పోరాటం చేసిందని తెలిపారు. జులై 7న గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ చింతిరాల నాగభూషణం మాదిగ, గోవింద వెంకటేశ్వర్లు, గోవింద సహదేవుడు, పోలుపాంగు ఉప్పలయ్య,గోవింద వెంకట్ నారాయణ, గోవింద బొందయ్య, చెరుకుపల్లి రాజు, కొలికపొంగు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## యూరియాను సొసైటీ ద్వారా పంపిణి చేయాలి

**-బిజెపి మండల పార్టీ**



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....
పెనుబల్లి మండలం భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు బొర్రా నరసింహారావు ఆధ్వర్యంలో మండల పార్టీ సమావేశం నిర్వహించారు. ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్ రావు హాజరై మాట్లాడుతూ పెనుబల్లి మండలం లో యూరియా 60 శాతం సొసైటీకి 40 శాతం ప్రైవేట్ డీలర్లకు పెనుబల్లి మండలం లో ఒకే డీలర్కు 50 టన్నుల యూరియా సరఫరా చేసారని అన్నారు. ఆ డీలరు అతని ఖాతాదారుల వరకే యూరియా ఉన్నది మిగిలిన వారికి నా దగ్గర దొరకట్లేదు అనే సమాధానం ఇస్తున్నారని దళారులు యూరియా బస్తాలను అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు వెంటనే యూరియా బస్తాలను సొసైటీ ద్వారా పంపిణీ చేయాలని భారతీయ జనతా పార్టీ పెనుబల్లి మండల శాఖ నుంచి కోరారు.ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి గాయం నాగరాజు, మండల కార్యదర్శి కోటా సుధాకర్, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు చిక్కిలాల మంగేశ్వరరావు, పెనుబల్లి మండల సోషల్ మీడియా కన్వీనర్ కాటిని శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య, స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు చేపడుదాం

**-సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి నిర్వహణ...., -పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. సుదర్శన్ రావు**



**ఖమ్మం (సూర్య బ్యూరో): 2025 జూలై 4 (శుక్రవారం):**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి సభ, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అధ్యక్షతన ఖమ్మం జిల్లా కార్యాలయం సుందరయ్య భవనం లో జరిగింది. ముందుగా ఆయన చిత్రపటానికి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. సుదర్శన్ రావు పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిజాం నవాబు వెట్టిచాకిరికి వ్యతిరేకంగా, విస్నూరు దేశముఖ్ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా జరిగిన వీరోచిత పోరాటంలో నేలకొరిగిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నేటి ప్రభుత్వాలు వివిధ రకాల పన్నుల పేరుతో ప్రజలను దోపిడీ చేస్తున్నాయని, దీనికి వ్యతిరేకంగా కొమరయ్య స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. దొడ్డి కొమరయ్యను స్మరించుకొవడమంటే నాటి ఆంధ్ర మహాసభ ఏర్పాటు, దానికి నాయకత్వం వహించిన కమ్యూనిస్టులు, 10 లక్షల ఎకరాల భూమి పంపిణీ, వేల గ్రామాలు వెట్టి, దోపిడీ నుండి విముక్తి, 4వేల మంది అమరుల ప్రాణ త్యాగాలు స్మరించుకొవడమే అని పేర్కొన్నారు. ప్రపంచ చరిత్రలో లిఖించదగిన పోరాటంగా, దేశంలో జరిగిన అనేక పోరాటాలకు స్ఫూర్తినిచ్చి, దేశంలో భూ సంస్కరణల (భూ పంపిణీ) చట్టం ఏర్పాటుకు, భూ సీలింగ్ చట్టం ఏర్పాటుకు పునాదిగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిలిచిందన్నారు. భవిష్యత్తులో వివిధ కార్మిక, వ్యవసాయ చట్టాల మార్పుల ద్వారా కేంద్రం తెరలేపుతున్న దోపిడీకి వ్యతిరేకంగా అమరవీరుల స్ఫూర్తితో పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, బుగ్గవీటి సరళ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాచర్ల భారతి, కళ్యాణం వెంకటేశ్వరరావు, బండి రమేష్, బొంతు రాంబాబు, మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు, వై.విక్రమ్, బండి పద్మ, జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, నందిపాటి మనోహర్, బషీరుద్దీన్, దొంగల తిరుపతిరావు, శీలం నరసింహారావు, మద్దాల ప్రభాకర్, తాళ్లపల్లి కృష్ణ, టి.విష్ణువర్ధన్, పారుపల్లి ఝాన్సీ, పిన్నింటి రమ్య, శీలం సత్యనారాయణ రెడ్డి, చల్లమల విటల్, మాచర్ల గోపాల్, మెరుగు రమణ, మరియు వివిధ ప్రజాసంఘాలకు చెందిన బాధ్యులు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు ప్రభుత్వం 'రైతు భరోసా' అందించాలి

**– కౌలు రైతుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జక్కుల రామారావు**



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**

గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కౌలు రైతులకు రైతు భరోసా అందిం చాలని కౌలు రైతుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జక్కుల రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గత కొంతకాలంగా కౌలు రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని, కౌలు రైతులకు సాగు పంటలకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా వెంటనే అందించాలన్నారు. రైతులు పండించిన పంటలు గిట్టుబాటు ధర లేక అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించి కౌలు రైతులకు ప్రభుత్వం గుర్తింపు నిచ్చి అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల సమితి కార్యదర్శి యంగల ఆనందరావు, మండల నాయకులు ఆకెన పవన్, రైతులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ సభకు బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశా నికి శుక్రవారం బోనకల్ మం డలం నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బయలుదేరి వెళ్లారు. మధిర ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి బోనకల్ పంచాయతీ కార్యాలయం వద్ద వాహనానికి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కర్నాటి రామకోటేశ్వర రావు, పైడిపల్లి కిషోర్ కుమార్ లు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల్లో పార్టీ మెజారిటీ స్థానాలు గెలుచుకునేలా అధిష్టానం చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగానే హైదరాబాద్‌లో భారీ సభ ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ సభలో జాతీయ అధ్యక్షుడు ఖర్గే పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తారని తెలిపారు. సభకు వెళ్లిన వారిలో మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, పాసంగులపాటి కోటేశ్వరరావు, తుళ్లూరు లక్ష్మీనరసయ్య, యర్రంశెట్టి సుబ్బారావు, మరీదు శ్రీను, వట్టికొండ రామకృష్ణ, నిమ్మతోట జనప్రియ కుమార్, భద్రు నాయక్, తోటపల్లి స్వామి, అంతోటి వెంకటేశ్వర్లు, చందు, రాయల ప్రభావతి, మంద రేఖ, చిర్రా ఆదిలక్ష్మి తదితరులు ఉన్నారు.

# కార్మిక చట్టాలను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వం

**– కార్మిక సంఘాల నాయకులు.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కార్మిక రంగంపై ఎన్నడూ లేని విధంగా వివక్షత చూపుతుందని దానిలోని భాగంగానే కార్మికులు సాధించుకున్న చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా చేయటం కోసం అదేవిధంగా రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తేవడం కోసం తీవ్రమైన ప్రయత్నం జరుపుతుందని దీని వ్యతిరేకంగా పోరాడాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ, సిఐటియు జిల్లా నాయకులు కొలికపోగు సర్వేశ్వరరావు కార్మిక వర్గానికి రైతాంగానికి పిలుపునిచ్చారు. సత్తుపల్లిలో హమాలి భవన నిర్మాణ కార్మికుల అడ్డాల దగ్గర జూన్ 9న జరుగు దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని గ్రూప్ మీటింగులు కరపత్రాలతో ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో సంఘటత అసంఘటిత రంగాలలో సుమారు 42 కోట్ల మంది కార్మిక వర్గం ఉందని అందులో కేవలం ఏడు కోట్ల మంది కార్మికుల సామాజిక భద్రత కనీస వేతనాలు ఇతర చట్టాల అమలు అవుతున్నాయని మిగతా 35 కోట్ల మంది కార్మిక వర్గం చాలీచాలని జీతాలతో జీవితాలు వెలదీస్తున్నారని వారు అన్నారు. దేశ ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా ఆదానికి అంబానీలకు కట్టబెట్టడానికి మోడీ ప్రభుత్వం పూనుకున్నదని దేశ పరిశ్రమల దెబ్బతీసి విదేశీ పెట్టబడిన విచ్చలవిడిగా దేశంలో ఒక ఆహ్వానిస్తున్నారని దీనికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్మిక వర్గం పోరాడి సాధించిన కార్మిక సంక్షేమ చట్టాలను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని వారు అన్నారు. కనీస వేతనాల చెల్లింపు చట్టం ప్రకారం ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ధరలకు అనుగుణంగా వేతనాలను సవరించాలి కానీ ప్రభుత్వాలు గత 12 సంవత్సరాల నుంచి కనీస వేతనాలు జీవోను విడుదల చేయకపోవడం అత్యంత దారుణమైన విషయమని వారు అన్నారు. కార్మికులకు వృద్ధాప్యంలో తగిన సామాజిక భద్రత కల్పించడం ప్రభుత్వం బాధ్యతని కనుక కనీసం పెన్షన్ రూపంలో 9000 రూపాయలు నిర్ణయించాలని దీనికి కార్మిక వర్గం మరింత ఐక్యంగా పోరాడాలని అవసరం ఉందని వారు అన్నారు. కార్మికుల చట్టాలను,హక్కులను, కాపాడుకోవడం కోసం జూన్ 9న జరిగే దేశ వ్యాప్తి సార్వత్రిక విజయవంతం చేయాలని వారు కోరారు.

# కొణిజేటికి నివాళులర్పించిన పసుమర్తి

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూలై 4 :**

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కొణిజేటి రోశయ్య కు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు పసుమర్తి సీతా చందర్రావు హైదరాబాదులోని లకిడికాపూల్ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొణిజేటి రోశయ్య కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు అనంతరం రాష్ట్ర మహాసభ అధ్యక్షులు శ అమరవాది లక్ష్మీనారాయణ, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత ప్రధాన కార్యదర్శి గోళ్ళ రాధాకృష్ణమూర్తి బొలిశెట్టి నాగేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దారా రమేష్ గౌరవాధ్యక్షులు శ్రీ పెండ్యాల విజయభాస్కర్ రాష్ట్ర



మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ రేణికుంట్ల గణేష్ గుప్తా రాష్ట్ర ఉపాధ్య క్షులు ఆగిరి వెంకటేష్ ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొనడం జరిగింది.

# ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో లాయర్లకు యూనిఫాం క్లాత్ కిట్ల పంపిణీ

**-కొత్తగూడెం బార్ అసోసియేషన్ బాధ్యులకు అందజేసిన కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, సీనియర్ న్యాయవాది స్వామి రమేష్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

బార్ అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిద్ధం చేసిన యూనిఫామ్ క్లాత్ కిట్లను కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, సీనియర్ న్యాయవాది, ఇండియన్ బాడీ బిల్డర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు స్వామి రమేష్ కుమార్ తో కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లాయర్లకు శుక్రవారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలకు, ఉద్యోగులకు ఎంపీ ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ బాధ్యులు లక్కినేని సత్యనారాయణ,కోనా చంద్రశేఖర్ గుప్తా, ఖమ్మం బాధ్యులు రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం 05 జూలై 2025

# పట్టణంలో ఘనంగా కొణిజేటి జన్మదిన వేడుకలు

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూలై 4 :**



ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలో లో ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు లైన్స్ క్లబ్ రీజినల్ చైర్ పర్సన్ చలువాది నగేష్ కుమార్ అధ్యక్షతన ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జన్మదిన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రోశయ్య చాణిక్యత గురించి వారి యొక్క ప్రాముఖ్యత గురించి దేశంలోనే 16 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత, ఏడుసార్లు ఆర్థిక మంత్రి పదవి చేపట్టారని అదేవిధంగా తమిళనాడు కర్ణాటక రాష్ట్రాలకు గవర్నర్గా చేయడం రోశయ్య వలన మన తెలుగు వారందరికీ కూడా గర్వకారణం అని పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి సంవత్సరం నాలుగో తారీఖు జూన్ నెలలో రోశయ్య జన్మదిన రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని ప్రకటించటం జరిగిందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అటుపిమ్మట కేక్ కట్ చేసి కార్యక్రమం జరుపుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో కళ్యాణ మండపం అధ్యక్షులు సంక రాంబాబు , మండల అధ్యక్షులు అనుమల శ్రీనివాసరావు వేణుగోపాలస్వామి ఆలయ మాజీ అధ్యక్షులు గుర్రం వెంకటేశ్వరరావు , రాయల నాగేశ్వరరావు రాయల మురళి చారు గుండ్ల వెంకటేశ్వరరావు దారా సురేష్ దారా శీను గౌరవరపు కిషోర్ సముద్రాల పుల్లారావు చిన్న భద్ర రావు నాళ్ల కృష్ణారావు సోమేశ్వరరావు కోటేశ్వరరావు దోసపాటి శీను దోసపాటి కృష్ణార్జునరావ్ కొప్పరపు నరసింహారావు మైలవరపు నగేష్ పరమేశ్వరరావు పాల్గొన్నారు.

# జర్నలిస్టును పరామర్శించిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జూలై4) మండలంలోని ప్రజాజ్యోతి విలేకరి తేళ్ల శ్రీనివాస్‌ను టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు శుక్రవారం పరామర్శించారు. ఇటీవల తేళ్ల శ్రీనివాస్ తండ్రి తేళ్ల వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు గేటుకారేపల్లికి వెళ్ళి మృతుడు తేళ్ల వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కుమారుడు తేళ్ల శ్రీనివాస్‌ను పరామర్శించి సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు సయ్యద్ ఖదీర్,దువ్వా సాగర్, వేగినాటి మాధవరావు,షేక్ జానీపాషా,రవికిరణ్,అజ్మీర వీరన్న, భూక్య రాంకిషోర్,అదేర్ల నాగరాజు, భయ్యా నాగేశ్వరరావు ఉన్నారు.

# బదిలీ అయిన డీసీసీబీ అధికారులకు వీడ్కోలు..

## –ఖాతాదారుల అభిమానం సంతృప్తినిస్తుంది

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జూలై4)డీసీసీబీ కారేపల్లి లో పని చేసి బదిలీ అయిన అధికారులకు శుక్రవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. డీసీసీబీ కారేపల్లి బ్రాంచీలో అసిస్టెంట్ మేనేజర్ గోపతి పద్మావతి, క్యాషియర్ ఆలేటి గాయత్రి లు ఖమ్మంలోని బ్రాంచీలను బదిలీ అయ్యారు. ఈసందర్బంగా కారేపల్లి బ్రాంచీలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో మేనేజర్ బాల రవికుమార్ మాట్లాడుతూ డీసీసీబీలో రైతులకు సేవ చేయటం ఎంతో అనందాన్ని ఇస్తుందన్నారు. వృత్తిలో ఖాతాదారుల అభిమానాన్ని చూరగొనటం ఎంతో సంతృప్తినిస్తుందన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా డీసీసీబీలో వివిధ రకాలు రుణాలు ఇవ్వటం జరుగుతుందన్నారు. సక్రమంగా రుణాలు రెన్యూవల్ ద్వారా అనేక లాభాలు ఉన్నాయని తెలిపారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ కొంగర వేణు, ఉద్యోగులు అరుణ, సురేష్, వెంకట్రావు, పుచ్చకాయల వంశీ, ఆదెర్ల అంజమ్మ, సొసైటీ సిబ్బంది ఉండం సాంభశివరావు, ముండ్ల సురేష్, దమ్మాలపాటి నాగేశ్వరరావు, యాకూబ్‌పాష తదితరులు పాల్గొన్నారు.

# 2024-25 రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం సభ్యులకు అవార్డులు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**




2024–25 రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం ప్రెసిడెంట్ నల్లమోతు రవీంద్రనాథ్ ఇటీవలె హైదరాబాద్ లో జరిగిన డిస్టిక్ అవార్డ్స్ నైట్ 2024–25 కార్యక్రమంలో రోటరీ డిస్టిక్ 3150 కాకతీయ బెస్ట్ ప్రెసిడెంట్ సిల్వర్ అవార్డును అవార్డ్స్ కమిటీ చైర్మన్ ఆర్ టి ఎన్ డాక్టర్ పి విష్ణు బాబు , డిస్ట్రిక్ట్ గవర్నర్ 2024–25 ఆర్ టి ఎన్ కే. శరత్ చౌదరి ల చేతుల మీదుగా అందుకున్నారు . ఈ సందర్భంగా ప్రెసిడెంట్ నల్లమోతు రవీంద్రనాథ్ మాట్లాడుతూ మున్నేరు ఫ్లడ్ వరదలు వచ్చిన సందర్భంగా దాతల సహాయంతో 25 లక్షలు విలువ చేసే నిత్యవసర వస్తువులు పంపిణీ , ఆ వరదలు కారణంగా నష్టపోయిన ప్రభుత్వ ఆరు స్కూలు రిపేర్ కి 16 లక్షలు , ఆ ఆరు స్కూళ్లను రిపేర్ చేయించి వారికి కావాల్సిన బెంచిలు , బీరువాలు , టేబుల్స్ , చైర్లు , ట్యాబ్ , వంటసామగ్రి , ఆటవస్తులు , ప్రహరీ గోడ పునర్నిర్మాణం , రంగులు వేయించడం , వాల్ రేటింగ్ , నిరుపేదల మహిళలకు కుట్టు మిషన్లు , స్కూల్ విద్యార్థులకు సైకిల్ లు అందించడం . ఈ రెండింటికి కలిపి 50వేలు ఖర్చు , గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారం అందించడం , రోటరీ లింబ్ సెంటర్ లో 16 లక్షలతో పేదలకు డయాగ్నస్టిక్స్ సెంటర్ ను ఏర్పాటు చేసి మార్కెట్ రేట్ కంటే సగం ధరలకు అందించడం , 40 లక్షల రూపాయల ఖర్చుతో 1000 కృత్రిమ పాదాలను ఏర్పాటు చేసి దివ్యంగులకు అందించడం , వైరా , ఖమ్మం ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థిలకు స్కూల్ యూనిఫామ్ కొరకు 2 లక్షల 50 వేలు . మొత్తం ఒక కోటి రూపాయలను వివిధ సంస్థల నుండి తమవంతుగా తీసుకొచ్చి పేద ప్రజలకు ఉపయోగించినందుకు అభినందించి అవార్డు ఇవ్వడం జరిగిందని తెలిపారు . రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం 3150 జిల్లా డిస్టిక్ గవర్నర్ దొడ్డపనేని సాంబశివరావు మాట్లాడుతూ తను చేసిన పలు సేవలను గుర్తించి అవుట్ స్టాండింగ్ డిప్యూటీ గవర్నర్ ( అత్యుత్తమ డిప్యూటీ గవర్నర్ ) అవార్డును అందుకోవడం జరిగిందని పేర్కొన్నారు . అసిస్టెంట్ గవర్నర్ భూషణ్ రావు కు రోటరీ క్లబ్ కు సర్వీస్ కింద ఒక లక్ష రూపాయలను డొనేట్ చేసినందుకు అప్రెసియేషన్ ఎ యస్ అసిస్టెంట్ గవర్నర్ అవార్డును అందించారు . రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం సర్వీస్ కో ఆర్డినేటర్ పసుమర్తి రంగారావు మాట్లాడుతూ ఎన్నారై , ఏకం (యూఎస్ఏ) , వాసవి , తానా ఫౌండేషన్ (యూఎస్ఏ) , టాట్ ఫౌండేషన్ , చేతన ఫౌండేషన్ , డిస్టిక్ ఎన్నారై వంటివి పై అన్ని సంస్థల నుండి క్లబ్ యొక్క నిర్మాణ నిర్వహణలో ఆర్థిక సహాయం కొరకు తమ వంతు ముఖ్యమైన పాత్ర పోషించినందుకు గాను పిల్లర్ ఆఫ్ రోటరీ అవార్డు ను అందుకున్నానని అన్నారు . గవర్నర్ అసిస్టెంట్ రామకృష్ణ ఖమ్మం రివిజన్ లో ఉన్న ఏడు క్లబ్బులకు వచ్చిపోయే అతిధులను రిసీవ్ చేసుకుని అన్ని క్లబ్బుల వారికి పరిచయం చేస్తూ వారు చేసిన సేవ కార్యక్రమాలను గురించి వివరిస్తూ పేదలవాదుడుగా చేదోడు వాదోడుగా ఉండి అన్ని కార్యక్రమాలను విజయవంతం చేసినందుకు అప్రెసియేషన్ ఏ యస్ గవర్నర్స్ ఎయిడ్ అందియ్యడం జరిగింది . గవర్నర్ అసిస్టెంట్ రామకృష్ణ ఖమ్మం రివిజన్ లో ఉన్న ఏడు క్లబ్బులకు వచ్చిపోయే అతిధులను రిసీవ్ చేసుకుని అన్ని క్లబ్బుల వారికి పరిచయం చేస్తూ వారు చేసిన సేవ కార్యక్రమాలను గురించి వివరిస్తూ చేదోడు వాదోడుగా ఉండి అన్ని కార్యక్రమాలను విజయవంతం చేసినందుకు అప్రెసియేషన్ ఏ యస్ గవర్నర్స్ ఎయిడ్ అందియ్యడం జరిగింది . అలాగే జిల్లాలో అనేక సేవలు చేసినందుకు గాను రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం సంస్థకు గోల్డ్ , సిల్వర్ , బ్రానజ్ (కంచు) అవార్డులు అందుకోవడంతో పాటు ప్రాజెక్టుల కింద డయాగ్నస్టిక్స్ సెంటర్ ప్రారంభించినందుకు డయాగ్నస్టిక్స్ అవార్డు , మున్నేరు వరద బాధితులను ఆదుకున్నందుకు ఆపద్బాంధవు ప్రాజెక్ట్ అవార్డు , జిల్లా మీటింగ్ నిర్వహించినందుకు కో హోస్ట్ అవార్డు మరియు పాఠశాల విద్యార్థినులకు సైకిళ్ల ఇచ్చినందుకు ఎంపవరింగ్ సర్టిఫికెట్ , విపత్తు సమయంలో పేదలకు సహాయ చేసినందుకు ఆపద్బంధు సర్టిఫికెట్ , ప్రభుత్వ పాఠశాలలో కాంపౌండ్ వాల్ నిర్మించినందుకు , ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థి , విద్యార్థినీ లకు యూనిఫాంలు అందించినందుకు బెస్ట్ సర్వీస్ సర్టిఫికెట్ లను కైవసం చేసుకుంది .

# సామాజిక న్యాయ విజయభేరికి తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జూలై4) హైదరాబాద్‌లు శుక్రవారం జరిగిన సామాజిక న్యాయ విజయభేరికి కారేపల్లి మండల కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్ళారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ సారధ్యలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖార్గే ముఖ్యఅతిధిగా హాజరైన సభకు బస్, కారులలో నాయకులు తరలివెళ్లారు. తరలివెళ్ళిన వారిలో కాంగ్రెస్ నాయకులు తలారి చంద్రప్రకాశ్, ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీరప్రతాఫ్, మల్లెల నాగేశ్వరరావు, డాక్టర్ పొలగాని శ్రీనివాస్, ఎండీ.యాకూబ్ అలీ,గుగులోత్ భీముడు,కిలారి అప్పారావు,దేగల ఉపేందర్,తాజుద్దీన్,తొగరు శ్రీను,షఫీ, జీ.నర్సింహరావు పాల్గొన్నారు.

# పాలేరు టెన్నల్ పనుల్లో అవకతవకలు

**- టెండర్ ప్రక్రియ లేకుండా పనులు ప్రారంభించడం ఏంటి.**
**- 15 కోట్ల ఖర్చుపై వివరాలు వెల్లడించాలి.**
**-యూ టీ పనులు ఆలస్యమైతే మళ్ళీ రైతులకు నష్టం.**
**-బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు. పాలేరు అసెంబ్లీ ఇంచార్జ్ నున్నా రవికుమార్**
**- అండర్ టర్నల్ నిర్మాణ పనులు పరిశీలించిన బిజెపి నేతలు.**

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**



పాలేరు సాగర్ ఎడమ కాలువ అండర్ టెన్నల్ నిర్మాణ పనులపై బీజేపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంపై ఆందోళన వ్యక్తం చేసిన బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, టెండర్ ప్రక్రియకు విరుద్ధంగా కాంట్రాక్టులు అప్పగించారని ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించారు. శుక్రవారం పాలేరు అసెంబ్లీ ఇంచార్జ్ నున్నా రవికుమార్ ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా నాయకుల బృందం పాలేరు వద్ద జరుగుతున్న అండర్ టెన్నల్ పనులను పరిశీలించింది. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.గత ఏడాది అకస్మాత్తుగా సంభవించిన భారీ వర్షాలకు నాగార్జునసాగర్ ఎడమ కాలువకు అనుసంధానంగా ఉండే అండర్ టెన్నల్ కొట్టుకుపోయిన విషాద ఘటనను వారు గుర్తు చేశారు. కాలువ తెగిపోవడం వల్ల ఆయకట్టు రైతులు పంటలు నష్టపోయారని, సాగు నిష్ప్రయోజనమై రైతులు అప్పుల్లో మునిగిపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అనుభవం మరువకముందే ప్రభుత్వం తగిన గమనిక తీసుకోకుండా మరోసారి అదే తప్పిదాన్ని పునరావృతం చేస్తుందన్న అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేశారు. ఈ నిర్మాణ పనులకు సంబంధించి ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.15 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు చెబుతూనే, దానికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించకుండా మౌనాన్ని పాటిస్తోందని బీజేపీ విమర్శించింది.కాంట్రాక్టు పద్ధతిలో పనులను అప్పగించడంలో అనేక అనుమానాస్పద అంశాలున్నాయని నేతలు తెలిపారు. పారదర్శకత లేకుండా టెండర్లను పక్కనపెట్టి ఇష్టానుసారంగా పనులను అప్పగించడం న్యాయపరంగా కూడా తప్పుపట్టదగిన చర్య అని పేర్కొన్నారు. అధికారుల నిర్లక్ష్యంతో పనులు నత్తనడకన సాగుతున్నాయని, వర్షాకాలం ఇప్పటికే ప్రారంభమైన నేపథ్యంలో ఈ పరిస్థితి రైతులకు మరోసారి చేదు అనుభవాన్ని మిగిల్చే అవకాశముందని హెచ్చరించారు. తక్షణమే పనులను వేగవంతం చేయకపోతే సాగర్ జలాలు ఆయకట్టుకు చేరక మళ్లీ పంటలు నష్టపోవడం అనివార్యమవుతుందన్న భావన రైతుల మధ్య వ్యాపిస్తోంది.పనుల్లో నాణ్యత లేకపోవడం స్పష్టంగా కనిపిస్తున్నందున వాటిపై సాంకేతిక పరిశీలన జరిపించాలని, నిధుల వినియోగంపై సమగ్ర ఆడిట్ చేపట్టాలని బీజేపీ డిమాండ్ చేసింది. నిర్మాణ ప్రక్రియలో జరుగుతున్న అన్ని ఖర్చుల వివరాలను ప్రభుత్వం తక్షణమే బహిరంగ పరచాలని కోరారు. లేకపోతే ప్రజా సంఘాలతో కలిసి ఆందోళన కార్యాచరణ చేపడతామంటూ బీజేపీ నేతలు స్పష్టంగా హెచ్చరించారు. ఇది కేవలం రాజకీయ విమర్శ కాదు, రైతుల హక్కులను కాపాడే పోరాటమని వారు స్పష్టం చేశారు.ఈ అంశంపై ప్రభుత్వం స్పందించే వరకు బీజేపీ కార్యకర్తలు కలెక్టరేట్ స్థాయిలో నిరసనలు, మండల కేంద్రాల్లో ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. పాలేరు అండర్ టెన్నల్ పనులు పూర్తవకపోతే, ఖమ్మం జిల్లాలో పలు మండలాలకు సాగర్ జలాల చేరిక కష్టమవుతుందని బీజేపీ హెచ్చరించింది. రైతుల జీవనాధారమైన కాలువల పనులపై నిర్లక్ష్యం ప్రదర్శించడం క్షమించలేని తప్పు అని బీజేపీ నాయకులు నొక్కి చెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నున్నా రవికుమార్,%జు ఎ% రమేష్, మందడపు సుబ్బారావు, రవి రాథోడ్, కోటమర్తి సుదర్శన్, హట్యా నాయక్ , గుత్తా వెంకటేశ్వరరావు, గడ్డం వెంకటేశ్వర్లు, పుణ్యవతి , పాగర్తి సుధాకర్ , జాటోత్ మధు నాయక్, బజ్జూరి మల్లారెడ్డి, బెల్లం మురళి, గుండా ఉపేందర్ రెడ్డి, మహేందర్ , వీరన్న, రజిని రెడ్డి,మణి, మేకల నాగేందర్, జ్వాలా గౌడ్, రవీందర్, బద్దం వెంకటరెడ్డి, శేఖర్ తదితర భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు

# గ్రామాల్లో ఆధునిక పెట్టుబడిదారీ భూస్వామ్య వ్యవస్థ బలపడుతుంది

**-సామాజిక ఆర్థిక సమానత్వం కోసం ఉద్యమం**
**-ఘనంగా దొడ్డి కొమురయ్య 79 వర్ధంతి**

**వైరాసూర్యమేజర్ న్యూస్ ::-**



గ్రామీణ ప్రాంతాల్లో ఆధునిక పెట్టుబడిదారీ భూస్వామ్య వ్యవస్థ బలపడుతుంది అని ఆర్థిక, సామాజిక అసమానతలు పెరుగుతున్న నేపథ్యంలో సమానత్వం కోసం ఉద్యమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం వైరా పట్టణ కార్యదర్శి గుమ్మా నరిసింహారావు అన్నారు. శుక్రవారం వైరా మున్సిపాలిటీ పరిధిలో గండగలపాడు లో తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 79 వర్ధంతి ఘనంగా నిర్వహించారు . దొడ్డి కొమురయ్య చిత్రపటానికి ఇమ్మడి వీరభద్రం, పల్లె బోయిన కృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి గుమ్మా నరిసింహారావు మాట్లాడుతూ హైదరాబాద్ సంస్థానంలో నిజాం నిరంకుశ పాలనకు, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా దున్నే వాడికి భూమి, భుక్తి కోసం వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన మహోత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో విసునూరు దేశ్ ముఖ్ ప్రాబల్యం ఉన్న ప్రాంతంలో కడివెండి గ్రామం లో ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన చైతన్యం తో తిరుగుబాటు లో భూస్వామ్య గుండాల కాల్పుల్లో అమరుడైన వీరుడు కొమురయ్య అని అన్నారు, దొడ్డి కొమురయ్య అమరత్వం స్ఫూర్తితో నయా భూ కేంద్రీకరణ కి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, సన్న, చిన్న కారు రైతులు సమిష్టిగా పోరాటం చేయాలని కోరారు, ఇంటి స్థలాలు, గృహ నివాసం కోసం ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం గ్రామ కార్యదర్శి కామినేని రవి,పాపగంటి రాంబాబు,చిత్తారు మురళి, చిత్తారు కృష్ణ, పల్లె బోయిన వెంకటేశ్వరరావు, నరేంద్ర,మల్లేల మహేష్,దుద్దకూరి కొండలరావు, ఇల్లప్రోలు రాధాకృష్ణ, చేబ్రోలు హరి , పల్లె బోయిన లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం తనిఖీ చేశారు. నెలవారి తనిఖీల్లో భాగంగా ఈ.వి.ఎం. గోడౌన్ ను తనిఖీ చేసి, గోడౌన్ రూం సీల్ ను పరిశీలించి, తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భద్రతా సిబ్బంది షిఫ్టుల వారీగా చేస్తున్న డ్యూటీలో ఖచ్చితంగా సమయపాలన పాటించాలని, భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఏవో కే. శ్రీనివాసరావు, ఎన్నికల డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన తుడుందెబ్బ మండల నాయకులు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి కారేపల్లి జూలై 4)మండల ఆదివాసీ హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా,సింగరేణి మండల అధ్యక్షులు పులసం భద్రం సతీమణి..పులసం మమత(42)గత కొంత కాలంగా అనరోగ్య సమస్యతో భాదపడుతూ (27.06.2025)న వారి స్వగ్రామం అప్పాయిగూడెం లో తుధిశ్వాస విడిచారు.పులసం మమత దశదిన కార్యక్రమానికీ తుడుందెబ్బ నాయకులు తమ వంతుగా ఒక క్వింటా బియ్యం%శీ% కొంత నగదుని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు నాయకులు కోడెం వెంకటేశ్వర్లు,ముక్తి రాజు,పోదెం రామూర్తి, జిల్లా నాయకులు బొర్రా స్వామి,జబ్బా రామూర్తి,తాటి మధు,గుమ్మడి రామ్‌కుమార్,ఈసాల వెంకటేశ్వర్లు, మోకాళ్ల సతీష్,ముక్తి కోటేశ్వరరావు,పొడుగు హరిష్,బొల్లి అప్పారావు,బుగ్గ సురేంధర్ మరియు మండల నాయకులు పోడుగు,వెంకటేశ్వర్లు,కుంజా సురేందర్,సోది కోటేశ్వరరావు,కుంజా వెంకటేశ్వర్లు, మరియు ఉండం శ్రీనివాసరావు,బచ్చల వెంకటేశ్వర్లు, దనసరి శ్రీను మరియు తధితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మా... మమ్మేలమ్మ ఘనంగా ఆలయ వార్షికోత్సవ వేడుక

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**



అమ్మా రేణుకా ఎల్లమ్మ.. మమ్మల్ని దీవించమ్మా..సిరులు పండాలే.. సుఖశాంతులతో వర్ధిల్లాలి. పాడికుండ నిండాలే.. ప్రజలందరూ చల్లగా ఉండాలే అంటూ అశేష జన వాహిని మధ్య శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుక ఘనంగా జరిగింది.వివరాల్లోకెళ్తే మండల పరిధిలోని కేశవాపురం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ఏడవ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.గురువారం రాత్రి నుంచి మొదలైన ఈ వేడుకలలో కోరిన కోర్కెలు తీర్చిన తల్లికి భక్తులు మేళతాళల నడుమ ఆలయానికి చేరుకొని మొక్కిన మొక్కులను అమ్మకు సమర్పించుకున్నారు.శుక్రవారం ఉదయం ఆలయ అర్చకుడు భాస్కరాచార్యులు అమ్మవారిని ప్రత్యేక అలంకణతో అలంకరించి,అమ్మవారికి సుప్రభాతం అనంతరం పంచామృత అభిషేకం, సహస్రనామ అర్చన కార్యక్రమాలను పూర్తి చేసిన తర్వాత భక్తులు బోనాలను అమ్మవారికి సమర్పించుకున్నారు.ఆలయ వార్షికోత్సవ వేడుక సందర్భంగా అధిక సంఖ్యలో పాల్గొన్న ప్రజానీకానికి ఆలయ కమిటీ సభ్యులు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## నోటు పుస్తకాలు వితరణ



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూలై 4 :**

పురపాలక..అంబేద్కర్ నగర్ కు చెందిన శెట్టి.దేవదాసు బాయమ్మ దంపతులు వారి కుమార్తె చిరంజీవి శెట్టి.సంధ్య వారిలో నేను ఒకరిని అంటూ ముందుకు వచ్చి స్ఫూర్తి పౌండేషన్ తలపెట్టిన ఒక పలక ఒక బలపం ఒక పుస్తకం కార్యక్రమం నకు స్పందించి అరవై లాంగ్ నోట్ పుస్తకాలను ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థినీ విద్యార్థులకు పౌండేషన్ ప్రతినిధి వరక.రామారావు కి శుక్రవారం తన ఫౌండేషన్ కార్యాలయం వద్ద కుటుంబ సామెతగా పార్టీ లాంగ్ నోట్ పుస్తకాలను అందించడం జరిగిందని వారు తెలిపారు వీరు చేసిన సహాయం కు స్ఫూర్తి పౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్ ప్రత్యేకంగాఅభినందనలు తెలియచేసారు అనంతరం స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వాలంటీర్స్ హర్షం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళనంకు

**-మండల కేంద్రం నుండి బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**
**-జండా ఊపి హైదరాబాద్ ప్రయాణం కొనసాగించిన**
**-మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**





మండల పరిధిలోని 32 గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ ,సమాచార, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో బయలుదేరిన కారులు,బస్సులకు జెండా ఊపి ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అఖిలభారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే హాజరవుతున్నారని మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు.ఈ కార్యక్రమానికి బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులకు నాయకులకు కృతజ్ఞత ధన్యవాదాలు తెలియజేశారు.మంత్రి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి తంబూరు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి గ్రామం నుండి గ్రామ అధ్యక్షులు బయలుదేరారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొడాలి గోవిందరావు,శాఖమూరి రమేష్,బొడ్డు బొందయ్య నెల్లూరి భద్రయ్య,ఆరెకట్ల గురవయ్య,మామిడి వెంకన్న,జెర్రిపోతుల సత్యనారాయణ, బచ్చలకూరి నాగరాజు,గొల్ల శ్రీను,ముండ్రా నాగ ప్రసాద్, మత్తల రామకృష్ణ,తేజవత్ శివాజీ,గోపి ఉపేందర్,రాష్ట్ర యువజన నాయకుడు అంజని,బీసీ సెల్ నాయకుడు బోయిన వేణు, నంబూరి నరేష్,తీగ రమణయ్య,ఎడవల్లి హుస్సేన్, జంగం లక్ష్మీనారాయణ,కొమ్మినేని విజయబాబు,కుక్కల నరేష్, పొట్టెంజర రవి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# జవాన్లకు వాకి టాకీలు అందజేత



**సూర్య ప్రతినిధి, ఖమ్మం**

ఖమ్మం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నగరపాలక సంస్థ కార్యా లయంలో 60 డివిజన్లకు చెందిన శానిటరీ జవాన్ల కు వాకీ టాకీలు అంద జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ పాల్గొని జవాన్లకు వాకీ టాకీలను అందించారు. ఈ వాకీ టాకీల ద్వారా ప్రతి జవాన్‌తో తక్షణ సంబంధాన్ని ఏర్పరచడం సులభతరం అవుతుంది. అలాగే, వారు ఏ ప్రాంతంలో, ఏ సమయానికి పని ప్రారంభించారు, ఎప్పుడు హాజరయ్యారు, ఎక్కడ పనిచేశారు, ఎప్పుడు డివిజన్‌ను విడిచారు అనే విషయాలను సులభంగా గుర్తించడానికి వీలవుతుంది. ఇది శానిటేషన్ పర్యవేక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు దోహదపడుతుంది.ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ మాట్లాడుతూ, "వాకీ టాకీల వినియోగం ద్వారా వ్యవస్థీకృతంగా డేటాను పొందవచ్చు. ప్రతి జవాన్ ఎక్కడ ఉన్నాడు అనే విషయంపై స్పష్టత ఉండటంతో పాటు సమయపాలనపై పర్యవేక్షణ మరింత బలోపేతం అవుతుంది. అందుకే అందరూ ఈ వాకీ టాకీలను జాగ్రత్తగా బాధ్యతతో ఉపయోగించాలి," అని సూచించారు.

# ఆర్యవైశ్య,వర్తక సంఘం ఆధ్వర్యంలో

**-తమిళనాడు మాజీ గవర్నర్ కె.రోశయ్య జన్మదిన సందర్భంగా**
**-గవర్నమెంట్ హాస్పిటల్ లో 60 మంది రోగులకు బ్రెడ్స్ ఫ్రూట్స్ పంపిణీ,- 16 సార్లు ఆర్థిక శాఖ మంత్రిగా చేసిన ఘనత రోశయ్యదే, -జిల్లా ఆర్యవైశ్య మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ నాగుబండి**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్లో పట్టణ వర్తక,మండల ఆర్యవైశ్య సంఘం,శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం,వాసవి క్లబ్స్ సంయుక్త ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య 92వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ రేగూరి వాసవి, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు పూలమాల వేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేశారని ఆయన సేవలను కొనియాడారు.ఆర్థిక శాఖ మంత్రిగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత ఆయనకు దక్కిందని తెలిపారు.అనంతరం గవర్నమెంట్ హాస్పిటల్ లో 60 మంది రోగులకు బెడ్స్ ఫ్రూట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోమండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దోసపాటి చంద్రశేఖర్, నేలకొండపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రేగూరి హనుమంతరావు,శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ కళ్యాణమండపం అధ్యక్షులు మాటూరి సుబ్రమ ణ్యం,మాజీ వర్తక సంఘం అధ్యక్షులు యర్రా నాగేశ్వరరావు,మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు,గేల్లా జగన్మోహన్రావు,వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ తెల్లాకుల అశోక్,తెల్లాకుల జయశ్రీ, కొత్త కరుణ,బోనగిరి యుగంధర్, దోసపాటి ఉషారాణి, అత్తులూరి నాగలక్ష్మి,వాసవి క్లబ్ ప్రెసిడెంట్స్ బోనగిరి రామసేసయ్య,కొత్త క్రాంతి కిరణ్,కొత్త నవ్య,కొత్త శారదా దేవి,ఆర్యవైశ్య ప్రముఖులు గెల్ల వెంకటరమణ గుప్తా, దేవరశెట్టి వెంకటేశ్వర్లు, దేవరశెట్టి లక్ష్మణరావు, దోసపాటి అచ్యుతరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూలై 4 :**

ఈనెల 9వ తారీకున భారతదేశ వ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పట్టణంలో పోస్టల్ ఆవిష్కరణ జరిగిందిఈ సందర్భంగా టి యు సి ఐ ఖమ్మం జిల్లా నాయకులు కె పుల్లారావు మాట్లాడుతూ భారతదేశంలో నరేంద్ర మోడీ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు కోడలుగా విభజించి కార్మికుల శ్రమను కార్పొరేట్ శక్తులకు దోసి పెట్టటానికి పూనుకున్నది. ఈ సందర్భంగా ఈ నెల 9వ తారీకు జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు గుమ్మా కృష్ణ ,లచ్చిరాం ,కోటయ్య, బాలకృష్ణ ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**-జిల్లా కార్యదర్శి రామయ్య పిలుపు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని ఈ నెల 9న దేశవ్యాప్తంగా కార్మిక వర్గం సార్వత్రిక సమ్మె జరుగుతున్న సందర్భంగా నేలకొండపల్లిలో టి యు సి ఐ ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా టి యు సి ఐ జిల్లా కార్యదర్శి జి.రామయ్య మాట్లాడుతూ...కార్మిక వర్గం సమరసిల పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానాల్లో నాలుగు లేబర్ కోళ్లను ముందుకు తీసుకువచ్చింది అని అన్నారు.బిజెపి మోడీ ప్రభుత్వం పారిశ్రామిక సంబంధాల కోడ్ ద్వారా ఫిక్స్ టర్మ్ ఎంప్లాయి మెంట్ చట్టం చేసిందని వెల్లడించారు.రెగ్యులర్ ఉద్యోగుల ఉద్యోగ భద్రకు ముప్పు తెచ్చిందని చెప్పారు.ట్రేడ్ యూనియన్లను ఉద్యోగుల కార్మికుల సంఘటన శక్తిని బలహీన పరుస్తుందని వెల్లడించారు.దశాబ్దాల పాట కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను హక్కులను భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మిక వర్గంపై ఉన్నదని ప్రజల ఆస్తులను కార్పోరేటర్లకు దోచిపెడుతూ మతోన్మాల చర్యల ద్వారా కార్మిక వర్గ ఐక్యతకు విచ్ఛిన్నం చేసే చర్యలకు పాల్పడుతుందని అన్నారు. ఈ విధానాన్ని తిప్పుకొట్టడం కోసం జులై 9న దేశవ్యాప్తంగా జరుగు సమ్మెలో కార్మిక వర్గం సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి పగిడికత్తుల రామదాస్, బహు నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు పెదపాక వెంకన్న, పసుపులేటి సైదులు, హాస్పటల్ వర్కర్స్ యూనియన్ నాయకులు హిరాలాల్,సుజాత, వీరకుమారి,ఆనంద్, వెంకటలక్ష్మి,రంగమ్మ, సాయి రఘు,నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.